సాక్షి 24|7

సిద్దిపేట

శనివారం 6-1-2018





ఫటాఫట్

పంచాయతీ నిధుల ఖర్చు తీరు..

- వేగంగా అభివృద్ధి పనులు
- పారిశుధ్యానికే పెద్దపీట
- ఎన్నికల ముందు సర్పంచ్‌ల హడావుడి
- గడువు దగ్గర పడటంతో పనుల్లో వేగం

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆర్థిక సంఘం అందించే నిధులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేగంగా ఖర్చు చేస్తున్నారు. గతంలో మాదిరిగా ఖర్చు చేయడంలో జాప్యం చేయకుండా ఈ ఏడాది పనుల్లో స్పీడ్ పెంచారు. మరో ఏడు నెలల్లో పదవీకాలం ముగియనుండటంతో తమ హయాంలో పనులు చేసి చూపించాలనే ఆలోచనతో సర్పంచ్‌లు ఖర్చుకు వెనకాడటం లేదు.

– సాక్షి, సిద్దిపేట

జిల్లాలోని మండలాలు	22
గ్రామ పంచాయతీలు	399
జిల్లా గ్రామీణ జనాభా	8,17,245
మూడేళ్లలో విడుదలైన నిధులు	రూ.75,16,13,855
మూడేళ్లలో ఖర్చుచేసిన నిధులు	48,62,48,574

ప్రభుత్వ నిబంధనల మేరకు జనాభా ప్రాతిపదినక పంచాయతీలకు నిధులు మంజూరు చేశారు. జిల్లాలోని 399 గ్రామ పంచాయతీల్లో ఉన్న 8,17,245 మంది జనాభాకు ఈ నిధులను పంచివేసి అందుకు అనుగుణంగా పంపిణీ చేస్తారు. ఇలా జిల్లాలోని ప్రతీ ఒక్కరికి రూ.207 చొప్పున కేటాయించారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి 2015–16 సంవత్సరానికి రూ. 20, 60,68,255 విడుదల కాగా వాటి నుండి రూ. 13,61, 68,120 ఖర్చు చేశారు. 2016–17 ఆర్థిక సంవత్సరానికి విడుదలైన రూ.37,61,07,300కు గాను రూ.20,33,98,460 ఖర్చుచేశారు. అదే విధంగా


– మిగతా 2లో ▶

మేమున్నామని..

‘అమ్మానాన్న లేరు. అయిన వాళ్లను నోరారా పిలవాలని ఉంటుంది. కానీ, పిలిచే అవకాశమే ఉండదు’ అంటూ చిన్నారులు తమ అనుభవాలు చెబుతుంటే.. కార్యక్రమానికి హాజరైన మహిళలకు కన్నీరాగలేదు. ‘బాధ పడకండి. మేమున్నా’మంటూ చిన్నారులను అక్కున చేర్చుకుని ఓదార్చారు. మమ్మల్నే అమ్మగా అనుకోండంటూ గోరుముద్దలు తినిపించారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట మార్కెట్ యార్డులో ‘అనాథ పిల్లల సానుభూతి సభ’ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సన్నివేశాలు చోటుచేసుకున్నాయి.

– ఫొటోలు: సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

చిత్రాలు 6లో ▶



అప్పాయపల్లి గ్రామం

అప్పాయపల్లి ఆగమాగం

- పొలాలను మింగిన ప్రాజెక్టు సొరంగం
- ఇళ్లను కూల్చేసిన రైల్వేలైన్ పనులు
- విలువైన భూములు, నివాసాలు మాయం
- సర్వం కోల్పోతూ దిక్కులు చూస్తున్న గ్రామస్తులు

వివరాలు 8–9లో ▶

ఊరు.. కన్నీరు

రాయపోలు(దుబ్బాక): చిన్న ఊరు..అంతా కలిపి వంద గడప.. 500 జనాభా.. 300 ఎకరాల సాగుభూమి.. సాగు తప్ప మరేమీ తెలియని ఆ పల్లె పొలాలను చీలుస్తూ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వేలైన్ 44 ఇళ్లను తుడిచిపెట్టేస్తోంది. అటు ఇళ్లు..ఇటు పొలాలు కోల్పోయి రైతులు దిక్కులు చూస్తున్నారు. ఇంత త్యాగం చేసినా వీరికి దక్కిన పరిహారం అంతంతే. దౌల్తాబాద్ మండలం అప్పాయపల్లి గ్రామ దీనస్థితి ఇది.

“ ఇల్లు, భూమి రెండూ పాయె



ముగ్గురు అన్నదమ్ములం ఏడెకరాల భూమిని రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేస్తా ఇల్లు కట్టుకున్నాం. రైల్వేలైన్ పొలం మధ్యలో నుంచి వెళ్తూ నోట్లో మన్నుకొట్టింది. నిన్నటి వరకు రైతులుగా బతికిన మేం పొలం పోవడంతో కూలీలమయ్యాం.

– రామన్నగారి ఎల్లయ్య, రైతు, అప్పాయపల్లి



16లో

గజ్వేల్‌కు కొత్త లుక్..

అర్బన్ పార్కు

- ★ రాశి, నక్షత్ర, స్మృతివనాల ఏర్పాటు
- ★ యోగా, ధ్యానసాధనకు వీలు
- ★ రూ.10 కోట్లతో హంగులు
- ★ 292.5 ఎకరాల్లో నిర్మాణం
- ★ ప్రారంభమైన పనులు

గజ్వేల్: వడివడిగా పట్టణీకరణ సంతరించుకుంటున్న గజ్వేల్ సిగలో మరో మెరుపుతునక.. రూ.10 కోట్లకుపైగా వ్యయంతో 292.5 ఎకరాల్లో సంగాపూర్ అటవీ ప్రాంతంలో అర్బన్ పార్కు ఏర్పాటు కాబోతోంది. ఈ పార్కులో రాశివనం, నక్షత్ర, స్మృతి వనాలతో పాటు యోగ, ధ్యాన మందిరాలు, ఆటస్థలాలు, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ హంగులను అద్దబోతున్నారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ దీన్ని మంజూరు చేశారు. అటవీ శాఖ పనులను చేపట్టింది. కొద్ది నెలల్లోనే ఇది అందుబాటులోకి రానుంది. రాశి, నక్షత్ర ఫలాలకు అనుగుణంగా ఇక్కడ నాటే వృక్షాల వద్ద ప్రజలు పూజాధికాలు నిర్వహించుకోగలగడం ఈ పార్కు ప్రత్యేకత. అలాగే, గతించిన పెద్దల పేరిట మొక్కలు నాటి, వాటిని సంరక్షించుకునేందుకు స్మృతివనం ఏర్పాటు కాబోతోంది.

సమాచారం

18 నుంచి జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలు



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేటటౌన్: 40వ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను ఈ నెల 18న సిద్దిపేట మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్టు సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో డీఆర్వో చంద్రశేఖర్, యువజన క్రీడల శాఖ అధికారి బాలయ్య, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులతో క్రీడల నిర్వహణపై, ఏర్పాట్లు, పర్యవేక్షణపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌ను రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ సిద్దిపేటలో నిర్వహించేందుకు అనువైన ప్రదేశంగా గుర్తించటంపై హర్షం వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి 700 మంది క్రీడాకారులు, అలాగే ప్రతి రాష్ట్రం నుంచి ఒక టీం చొప్పున 16+2 చొప్పున క్రీడాకారులు హాజరవుతారన్నారు. జాతీయ స్థాయి పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పనపై డీఆర్వో, క్రీడాశాఖాధికారి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతి నిధులతో చర్చించి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. పోటీల బాధ్యతను సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో విజయలక్ష్మి, డీపీవో వేణుమాధవ్, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు రాంరెడ్డి, చరణ్‌దాస్, సిద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింగ్‌రావు చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని డీఆర్వో చంద్రశేఖర్‌కు సూచించారు. మిగతా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించాలని క్రీడా శాఖాధికారి బాలయ్య ను కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పవన్, సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మల్లేశం, సిద్ది పేట జిల్లా సలహాదారు కనకయ్య, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

ప్రతి నెల 13లోగా రేషన్ సరుకులు తీసుకోవాలి



మంద లక్ష్మారెడ్డి

దుబ్బాకటౌన్: ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంటాయని, వినియోగదారులు దీన్ని గమనించి వారికి సంబంధించిన దుకాణాల్లో రేషన్ సరుకులు తీసుకెళ్లాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెలలో 14న సంక్రాంతి పండుగ ఉందని, దీంతో 13లోగా వినియోగదారులు సరుకులు తీసుకుపోవాలన్నారు. రేషన్ దుకాణాల్లో ఈ పాస్ మిషన్లు తరచూ పని చేయక ఇబ్బంది అవుతోందని, ఈ–పాస్ మిషన్ల టెక్నీషియన్లు డీలర్లకు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు.

సిద్దిపేట నుంచి నేడు ‘చలో నేరెళ్ల’



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

సిద్దిపేటకమాన్: నేరెళ్ల ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని వామపక్షాలు, టీజేఏసీ, టీపీఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట నుండి నేరెళ్లకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ సంఘాల నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు.

అయిదో తేదీ.. వేతనమేదీ?

- బిల్లుల సమర్పణలో జాప్యం
- ప్రాథమిక టీచర్లకు చేదు అనుభవం
- వర్గల్ మండలంలో పరిస్థితి

వర్గల్(గజ్వేల్): మొదటి వారం ముగింపు దశకు చేరుతున్నా వేతనం అందక ఉపాధ్యాయులు ఆవేదనకు గురవుతున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభ నెలలోనే ఇదేమి తీరని మండిపడుతున్నారు. బిల్లుల తయారీలో చోటుచేసుకున్న లోపం కారణంగా వర్గల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు న్యూ ఇయర్ ప్రారంభ నెలలోనే ఈ చేదు అనుభవం ఎదురైంది. వర్గల్ మండలంలో మొత్తం 32 ప్రాథమిక, ఒక ప్రాథమికోన్నత పాఠశాలల్లో 96 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరికి ప్రతినెల ప్రభుత్వం రూ. 44 లక్షల మేర వేతనాలు చెల్లిస్తుంది. పీఎఫ్ తదితర మినహాయింపులు పోగా వీరికి రూ.37 లక్షల వరకు అకౌంట్‌లో జమ అవుతుంది. అయితే ఇందుకోసం మండల విద్యాధికారి ఉపాధ్యాయుల వేతన వివరాలతో బిల్లును సిద్ధం చేయించి ప్రతి నెల 25వ తేదీలోగా గజ్వేల్ ఖజానా కార్యాలయంలో సమర్పించాలి. కాని డిసెంబర్ నెలకు సంబంధించి బిల్లులు సకాలంలో సమర్పించలేదు. ఆలస్యంగా సమర్పించిన బిల్లులో సైతం లోపాలు చోటుచేసుకోవడంతో ట్రెజరీ కార్యాలయం వారు తిప్పి పంపారు. బిల్లులు సవరించి పంపితే తప్ప ఉపాధ్యాయులకు వేతనం అందే అవకాశం లేదు. మరోవైపు వేతనంలో జరుగుతున్న జాప్యం పట్ల ఉపాధ్యాయులు అసహనానికి గురవుతున్నారు. తాము ప్రతి నెల వేతనం రాగానే చెల్లించాల్సిన వివిధ చెల్లింపులు ఎలా సర్దుబాటు చేయాలని మండిపడుతున్నారు.

ఆందోళన చెందొద్దు: రాములు, ఎంఈఓ

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 96 మంది ఉపాధ్యాయులకు ప్రతి నెలా దాదాపు రూ.37 లక్షల మేర వేతనం వారి అకౌంట్లలో జమ అవుతుంది. బిల్లు ల సమర్పణలో కొంత ఆలస్యం, సాంకేతిక లోపాలు చోటుచేసుకోవడం తో వాటిని సరిచేసి శుక్రవారం ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాం. శనివారంలోగా వేతనాలు ఉపాధ్యాయుల అకౌంట్‌లో చేరిపోతాయి. ఆందోళన చెందొద్దు.

ఫటాఫట్

▶మొదటిపేజీ తరువాయి

2017–18 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు రూ.16,94,39,300 విడుదల కాగా వాటి నుండి రూ.14,66,81,994 ఖర్చు చేశారు. ప్రతీ సంవత్సరం ఈ నిధుల నుంచి ఎల్‌ఈడీ బల్బుల బిగింపునకు కొంత మొత్తం కేటాయించారు. ఈ లైట్లు బిగిస్తే గ్రామాలకు మంజూరైన నిధులు దాదాపుగా ఖర్చు చేసినట్లేనని జిల్లా పంచాయితీ అధికారి తెలిపారు.

నిధుల ఖర్చుకు కమిటీ ప్రణాళిక

ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖర్చుచేసేలా అధికారులు పంచాయతీ సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, ప్రజారోగ్యం, షోషకాహారం, విద్య, సాంఘిక భద్రత, పేదరిక నిర్మూలన, సామాజిక వనరుల అభివృద్ధి, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతీ గ్రామంలో ఏడు కమిటీల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి గ్రామ అభివృద్ధి ప్రణాళిక మేరకు ఖర్చు చేశారు.

సరైన సమయంలో నిధులు

గ్రామ పంచాయతీలకు సరైన సమయంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు చెబుతున్నారు. దెబ్బతిన్న రోడ్లు, నీటి సరఫరా మోటర్లు కాలిపోవడం, మురుగునీరు, వ్యర్థ పదార్థాల తొలగింపు, దోమల నివారణ మొదలైన అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో పారిశుధ్య పనులు, రోడ్ల మరమ్మతు, మురుగు నీరు నిల్వలేకుండా ఉండటం వంటి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా కంప్యూటర్, పాల నా పరమైన అవసరాలకు, చెత్త సేకరణ, కొత్త, పాత రోడ్ల మరమ్మతు ఇతర సేవలకు వినియోగించారు.

మూడేళ్లలో నిధుల ఖర్చు ఇలా..(రూ.)

ఆర్థిక సంవత్సరం	విడుదలైన నిధులు	ఖర్చు చేసిన నిధులు
2015–2016	20,60,68,255	13,61,68,120
2016–2017	37,61,06,300	20,33,98,460
2017–2018	16,94,39,300	14,66,81,994

పనుల్లో వేగం..

ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను గ్రామాల అభివృద్ధికి, ప్రజల అవసరాలు తీర్చేందుకు ఖర్చు చేయాలనే నిబంధనలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు వేగవంతంగా చేశారు. అన్ని పంచాయతీల్లో ఎల్‌ఈడీ లైట్లు బిగించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ఇప్పటి వరకు మిగిలిన నిధులను వాటికే కేటాయించేందుకు సర్పంచ్‌లు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రతీ రూపాయికి లెక్క చూపాలి. నిధులు దుర్వినియోగమైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– సురేష్‌బాబు, జిల్లా పంచాయతీ అధికారి

జిల్లాకు ఐదుగురు సీఐలు

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట జిల్లాలో ఐదుగురు సీఐలకు పోస్టింగ్ ఇస్తూ శుక్రవారం ఐజీ కార్యాలయం హైదరాబాద్ నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఎస్ఐలు పదోన్నతులు పొందిన విషయం తెలిసిందే. హైదరాబాద్ రేంజ్ ఆఫీస్‌లో వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న నేపథ్యంలో నలుగురు సీఐలతో పాటు మెదక్ జిల్లా నుంచి మరో సీఐకు బదిలీపై సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్‌లు ఇచ్చారు. బి. శ్రీనివాస్ (సిద్దిపేట ట్రాఫిక్ పోలీసు స్టేషన్), టి. వేణుగోపాల్ (సీఎస్‌బీ, సిద్దిపేట), ఎస్.శివలింగం (గజ్వేల్ రూరల్ సర్కిల్), సీ.శ్రీనివాస్ (టాస్క్‌ఫోర్స్ సిద్దిపేట), అలాగే మెదక్ జిల్లా నర్సాపూర్ నుంచి ఎన్.తిరుపతిరాజ్ (పీసీఆర్, సిద్దిపేట)లో బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా, ఇందులో బి.శ్రీనివాస్ భూంపల్లి పోలీస్‌స్టేషన్, సీ.శ్రీనివాస్ రాజ్‌గోపాల్‌పేట పోలీసుస్టేషన్‌లో ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమోషన్‌పై వెళ్లిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉంటే... సిద్దిపేట టూ టౌన్‌లో పని చేసి ప్రమోషన్ పొందిన డి. శ్రీనివాస్‌రెడ్డికి మెదక్ జిల్లాలోని నర్సాపూర్ సర్కిల్‌లో పోస్టింగ్ లభించింది.

చెరువును పరిరక్షించాలంటూ ఆందోళన



కొండపోచమ్మ చెరువు



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

చేర్యాల(సిద్దిపేట): నాగపురి గ్రామ కొండపోచమ్మ చెరువును పరిరక్షించాలంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. శుక్రవారం చెరువు వద్ద గ్రామస్తులు మాట్లాడుతూ.. కొండపోచమ్మ చెరువుకు సర్వే నంబర్ 831లో 22.02 గుంటల శిఖం భూమి ఉందన్నారు. భూముల ధరలు పెరగడం జాతర జరిగే స్థలాలను కొందరు చదును చేస్తున్నారన్నారు. అనుమతులు లేకుండా చెరువును ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో యంత్రాల సహాయంతో మట్టిని తొలగిస్తూ సమీపంలో పోస్తున్నారని చెప్పారు. ఫలితంగా వర్షాకాలంలో చెరువులోకి ఎక్కువ నీరు వచ్చినపుడు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డిల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఆందోళనలో తాళ్లపల్లి జాన్, బండకింది సత్యానారాయణ, బండమీది కర్ణాకర్, జిడాల రాములు పాల్గొన్నారు.

కలప లారీ పట్టివేత

రూ. 1,67,716 విలువైన అక్రమ కలప స్వాధీనం



స్వాధీనం చేసుకున్న అక్రమ కలప లారీ

దుబ్బాక: ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న కలప లారీని శుక్రవారం అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. స్థానిక రేంజ్ అధికారి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం...మాచాపూర్ గ్రామ శివారులో రైతుల పట్టా భూముల్లోని చెట్లను నరికి ఎలాంటి అనుమతి లేకుండా సిద్దిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎం. రాజేశ్వర్‌రెడ్డి తన స్వంత (ఏపీ 07టీయూ 2217) లారీలో తరలిస్తున్నాడు. వాహనా తనిఖీలో భాగంగా మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామ శివారులో లారీని పట్టుకోగా రూ.1,67,716 విలువ గల వేప, తుమ్మ, నర్లెంగి, చెన్నంగి, నమిలినార, దిలష్నం లాంటి చెట్లు ఉన్నాయని ఆయన వెల్లడించారు. చింతమడక బీట్ ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ లారీని పట్టుకొని సిద్దిపేట డీఎఫ్ఓకు అప్పగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకోడు బీట్ ఆఫీసర్ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన స్కూల్ బస్సు

- 15 మంది విద్యార్థులకు గాయాలు
- ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టడంతో ప్రమాదం
- కల్హేర్ మండలం బాచేపల్లి సమీపంలో చోటుచేసుకున్న ఘటన



గాయపడిన విద్యార్థులు





ప్రమాదానికి గురైన బస్సు

కల్హేర్(నారాయణఖేడ్): ప్రయివేట్ స్కూల్ బస్సు ప్రమాదానికి గురై 15 మంది విద్యార్థులకు గాయాలైన ఘటన మండలంలోని దేవునిపల్లి క్రాస్ రోడ్డు సంగారెడ్డి–నాందేడ్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాసాన్‌పల్లి, ఖానాపూర్(బి), కామారెడ్డి జిల్లా ఆరేడ్, ఆరేపల్లి, తదితర గ్రామాల నుంచి 30 మంది విద్యార్థులు బాచేపల్లిలోని 'డాన్‌బాస్కో' ప్రయివేట్‌స్కూల్‌లో చదువుతున్నారు. రోజులాగే పిల్లలను ఎక్కించుకొని వెళ్తున్న స్కూల్‌బస్సు దేవునిపల్లి క్రాస్ రోడ్డు వద్ద మూలమలుపులో ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. రాంరెడ్డిపేటకు చెందిన డ్రైవర్ కృష్ణ బస్సును నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ప్రమాదంలో పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ మాసాన్‌పల్లికి చెందిన గౌతమి, విద్యార్థులు ఆశ్రీత, రాంచరణ్, సంధ్యారాణి, అరుణ్, అజయ్, జగదీశ్వర్, తదితరులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ కృష్ణ అక్కడి నుంచి పారిపోగా, అక్కడే ఉన్న స్థానికులు పిల్లలను బయటికి తీసి నారాయణఖేడ్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన పలువురు

ఘటనా స్థలాన్ని ఆత్మ చైర్మన్ దిలీప్‌కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ భాస్కర్‌సేట్, కల్హేర్ ఎంఈఓ శంకర్ పరిశీలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వలనే ఈ ఘటన జరిగినట్లు ఆరోపించారు. వెంటనే స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్హేర్ ఎస్ఐ ఏడుకొండలు, ఎఎస్ఐ లక్ష్మణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, బస్సు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

విద్యుదాఘాతంతో గిరిజన కూలి మృతి



మృతిచెందిన ప్రేమ్‌దాస్

మనూరు (నారాయణఖేడ్): విద్యుదాఘాతంతో గిరిజన కూలి మృతి చెందిన ఘటన ఘటన మండల పరిధిలోని తోర్నాల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు , ఎఎస్ఐ రఫియోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన ప్రేమ్‌దాస్(30) మాగీ ఫ్యాక్టరీకి సంబంధించిన చెరుకు తోటలో పనిచేస్తున్నాడు. ఫ్యాక్టరీకి సంబంధించిన రేకుల షెడ్డు నుంచి చెరుకు తీసుకెళ్తుండగా కరెంట్ షాక్ కొట్టి పడిపోయాడు. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ఖేడ్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్టు తెలిపారు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రేమ్‌దాస్ కుటుంబాన్ని సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం ఆదుకోవాలని బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ చౌహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని సంబంధిత కలెక్టర్ మాణిక్‌రాజ్ కణ్ణాన్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం అందించాలని కోరారు. ఆయన వెంట బంజారా సేవా లాల్‌సంఘం నాయకులు రాందాస్, సర్దార్, ధన్‌సింగ్, పుండ్లిక్, పూల్‌సింగ్ ఉన్నారు.

కుక్కల దాడిలో 13 గొర్రెలు మృతి



చనిపోయిన గొర్రెల వద్ద విలపిస్తున్న బాధితుడు

మిరుదొడ్డి(దుబ్బాక): ఊరకుక్కలు దాడిలో 13 గొర్రెలు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొండాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. మృతి చెందిన వాటిలో చత్రి మహంకాళికి చెందిన 7 గొర్రెలు, కొమురయ్యకు చెందిన 3, దుర్గయ్యకు చెందిన మరో 3 గొర్రెలు ఉన్నట్టు తెలిపారు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు రూ. 60 వేలకు పైగా ఉంటుందని బాధితులు తెలిపారు.

యువతి ఆత్మహత్యాయత్నం

హవేళీఘణపూర్(మెదక్): తల్లిదండ్రులు మందలించడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దయ్య, యాదమ్మల కుమార్తె గీతను తల్లిదండ్రులు మందలించారు. దీంతో ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

ఆగివున్న వ్యాన్‌ను ఢీకొన్న గొర్రెల లారీ

- రెండు గొర్రెలు మృతి
- తప్పిన పెను ప్రమాదం



చనిపోయిన గొర్రెల దృశ్యం

జోగిపేట(అందోల్): గొర్రెల లారీ అదుపుతప్పి వ్యాన్‌ను ఢీ కొన్న ఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైద్రాబాద్ వైపు నుంచి జోగిపేట వైపు వెళ్తున్న గొర్రెల లారీ అందోలు సమీపంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న మరో వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. అనంతరం రెండు వాహనాలు ముందుకు వెళ్లి హేర్ సెలూన్ దుకాణాన్ని ఢీకొట్టాయి. ఇంకా ఆ షాపు తెరచుకోకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. సబ్బిడీ గొర్రెలు హైద్రాబాద్ వైపు నుంచి అల్లాదుర్గం మండలం బహిరన్‌దిబ్బ గ్రామానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలిపారు. ఇందులో రెండు గొర్రెలు మృతిచెందగా, పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

గంజాయి పట్టివేత

ఆటో, రెండు బైక్‌లు సీజ్

నారాయణఖేడ్: గంజాయి తరలిస్తుండగా ఆటో, రెండు బైక్‌లను సీజ్‌చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ ఎస్ఐ సూర్యప్రకాష్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...కద్గుల్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 15 వీసీ 4260 నెంబరు గల ఆటోలో 62కిలోల గంజాయి పట్టుకున్నాం. నాగన్‌పల్లికి చెందిన ఆటో డ్రైవర్ దోపల్లి అశోక్‌రావుపై కేసునమోదు చేసి ఆటోను సీజ్‌చేశాం. అలాగే ఏపీ 23 ఏజే 6746 నెంబరు గల బైక్‌పై గిరిడెగాం గ్రామానికి చెందిన గజ్జాడ గంగొండ గంజాయి బస్తాను తీసుకెళ్తుండగా , అలాగే రేగోడ్ మండలం తాట్‌పల్లికి చెందిన పెద్ద గొల్ల యాదయ్య మరో బైక్‌పై గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నాం. నిందితులపై కేసు నమోదు వాహనాలను సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు.

భార్యపై దాడిచేసి కొట్టిన భర్తపై కేసు

రామాయంపేట(మెదక్): తరచూ భార్యను కొడుతున్న భర్తపై శుక్రవారం స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక పోలీసుల ధనం ప్రకారం...వెల్దుర్తి మండలానికి చెందిన కిచ్చన్నగారి శివశంకర్, అరుణ దంపతులు కొంతకాలంగా రామాయంపేటలో నివాసం ఉంటున్నారు. డ్రైవర్‌గా పనిచేస్తున్న శివశంకర్ భార్యను తరుచూ కొడుతుండటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

అప్పుల బెంగతో రైతు మృతి



రైతు మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు

మనూరు(నారాయణఖేడ్): అప్పుల బెంగతో రైతు గుండెపోటుకు గురై మృతిచెందిన ఘటన మండల పరిధిలోని బెల్లాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బెల్లాపూర్ గ్రామానికి చెందిన బక్క పట్లోళ్ల మోహన్‌రెడ్డి(35) రెండెండ్లుగా కౌలు భూమి చేస్తున్నాడు. పంట తీవ్ర నష్టం రావడంతో అప్పులపాలయ్యాడు. ఈ బెంగతో గుండెపోటుకు గురై చనిపోయాడు. మృతిచెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నర్సాపూర్‌రూరల్: చికిత్స పొందుతు వివాహిత మృతి చెందిన ఘటన నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వెంకటరాజాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం .. సందిలా మమత అలియాస్ కవిత (19) గతనెల 25న కూరగాయల పంటకు సోకిన చీడపీడల నివారణ కోసం ఆమె భర్త భిక్షపతి క్రిమి సంహారక మందులు పిచికారి చేశాడు. మరుసటి రోజు అదే పంటలో మమత కలుపు తీసి మధ్యాహ్నం సమయంలో చేతులు సరిగ్గా కడుక్కోకుండా భోజనం చేసింది. దీంతో ఆమె తీసుకున్న ఆహారం పాయిజనై వాంతులు చేసుకోగా, కుటుంబ సభ్యులు వెంటనే నర్సాపూర్ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా గురువారం రాత్రి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తెలిపారు.

వాహనదారులు తప్పనిసరిగా ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

- అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించండి
- నగర పంచాయతీ పరిధి సంగాపూర్‌లో కార్డన్ సెర్చ్
- 24 బైక్‌లు స్వాధీనం.. గజ్వేల్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు



కార్డన్‌సెర్చ్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

గజ్వేల్: వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని స్థానిక సీఐ ప్రసాద్ సూచించారు. సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారు జామున స్థానిక ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని సంగాపూర్‌లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎలాంటి పరిచయం లేని వ్యక్తులకు తమ ఇండ్లను అద్దెకు ఇవ్వకూడదన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్డన్ సెర్చ్‌లో సరైన ధృవపత్రాలు లేని 24 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు కమలాకర్, ప్రసాద్, శ్రీశైలం, వీరన్నతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
25.0°/14.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం



మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2




హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో శనివారం గదుల సమాచారం:
రూ.300 గదులు 75 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 32ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





Padi-Panta

సాగుకు 'సేంద్రియ' ఊతం

- రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- సేంద్రియంతో ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తులు
- గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్ సలహాలు, సూచనలు

గజ్వేల్: రసాయనిక ఎరువులు విచక్షణా రహితంగా వాడటం వల్ల భూముల్లో సారం తగ్గిపోయి పంటల దిగుబడి కూడా పడిపోతున్నది. రసాయనిక ఎరువుల వాడకం కారణంగా వాతావరణ కాలుష్యం తలెత్తి రసాయనిక ప్రమేయమున్న పంటల ఉత్పత్తి జరుగుతున్నది. ఈ దుస్థితికి అడ్డుకట్ట వేయడానికి రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ అంశంపై గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్ (సెల్ ఫోన్: 7288894470) అందించిన సలహాలు, సూచనలు ఇవి...

1. పంటకు కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సేంద్రియ ఎరువుల ద్వారా అందించవచ్చు.
2. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నప్పుడు సేంద్రియ ఎరువులు... భూమి పొరల్లో ఉండే నీటిని మొక్కలకు అందేవిధంగా చేస్తాయి.
3. సేంద్రియ ఎరువులు భౌతిక లక్షణాలను ప్రభావితం చేస్తాయి. ఇసుక నేలల్లో మెత్తని మట్టి శాతాన్ని పెంచడానికి, నీటిని పట్టి ఉంచే శక్తిని పెంపొందించడానికి దోహదపడతాయి. ఫలితంగా మొక్కలు పరిస్థితులకు తట్టుకొని పెరగడానికి వీలవుతుంది.
4. వివిధ రకాల ఎరువుల వల్ల కలిగే సమస్యలను సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా పరిష్కరించుకోవచ్చు.
5. నేలల్లో మొక్కలకు మేలు చేసే అనేక రకాల సూక్ష్మ జీవులు ఉంటాయి. ఈ సూక్ష్మజీవుల వృద్ధికి సేంద్రియ ఎరువులు ఆహారంగా ఉపయోగపడతాయి.

సేంద్రియ ఎరువుల లభ్యత...

1. పశువుల పెంటను, పేడను కంపోస్ట్ అనే పద్ధతి ద్వారా నిల్వ చేయడం ద్వారా పోషక పదార్థాలు నష్టం కాకుండా కాపాడుకోవచ్చు.
2. కోళ్ల ఎరువును, బాతుల ఎరువును, పందుల పేడను, గొర్రెల పెంటను పోగుచేసి కుళ్లిపోయేలా చేసి ఉపయోగించవచ్చు.
3. గృహ సంబంధమైన వ్యర్థ పదార్థాలలో, కొయ్య బొమ్మల తయారీలో లభించే వ్యర్థ పదార్థాలు, తినడానికి ఉపయోగించిన ఆకులు, ఆయిల్‌కేక్ మొదలగునవి.



కంపోస్టు ఎరువుల తయారీ



వ్యవసాయాధికారి ప్రవీణ్, గజ్వేల్

సేంద్రియ ఎరువుల రకాలు

కంపోస్ట్ ఎరువులు: సాధారణంగా గ్రామాల్లో వివిధ పంటల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలతో కంపోస్ట్‌ను తయారు చేస్తారు. కలుపు మొక్కలు, తాలు, చెరుకు ఆకులు, వేరుశనగ పొట్టు, పేడ మొదలైనవి కంపోస్ట్ తయారీకి ఉపయోగపడతాయి. కంపోస్ట్ తయారీకి ముందుగా ఆరు మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు, ఒక మీటరు లోతుగల గుంతలను తవ్వాలి. ఈ గుంతలలో పంటల అవశేషాలను 30 సెంటీమీటర్ల మందం పొరలుపొరలుగా నింపాలి. నేల మట్టం నుంచి 4.5 అడుగుల ఎత్తు వరకు నింపి ఆపై మట్టిపొరతో గుంతను పూడ్చాలి. మూడు నెలల్లో గుంతలోని ఎరువు పంటలకు ఉపయోగపడేవిధంగా మారుతుంది.

పచ్చిరొట్ట ఎరువులు: పచ్చి రొట్ట ఎరువులు సస్యజాతికి చెందిన జనుము, పిల్లిపిసర, జీలుగ వంటి పంటలను పొలంలో వేసి పూత సమయంలో కోసి కలియదున్నడం, పచ్చి ఆకు లభించని చోట రైతులు పచ్చి రొట్టలు పెంచి కలియదున్నుతారు. పచ్చిరొట్ట ఎరువు వరుసగా ఐదు సంవత్సరాలు చౌడు భూముల్లో వాడితే చౌడు ప్రభావం తగ్గి పంటల దిగుబడి పెరుగుతుంది.

బయో ఫర్టిలైజర్స్: పప్పుజాతికి చెందిన మొక్కలలో వేరు బుడిపెలు ఉంటాయి. వీటిలో రైజోబియం అనే బ్యాక్టీరియా గాలిలోని నత్రజని తీసుకొని మొక్కలకు అందించడానికి ఉపయోగపడుతుంది.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

సిద్దిపేట జోన్: 98665 53321
సిద్దిపేటటౌన్: 95424 25767
సిద్దిపేట అర్బన్/ క్రైం: 90109 09073
సిద్దిపేట ఎడ్యుకేషన్: 99859 16666
సిద్దిపేట రూరల్: 99899 92996
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
ప్రశాంత్‌నగర్: 86869 60064
సిద్దిపేటకమాన్: 98669 84788
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి: 95055 07605



మట్టి రోడ్లతో ఇబ్బందులు

- సీసీరోడ్లు లేక కాలనీవాసుల అవస్థలు
- పలు కాలనీవాసుల ఆందోళన
- పట్టించుకోని అధికారులు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట పట్టణంలోని మిలాన్ గార్డెన్ ప్రక్కనగల చాలా కాలనీల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు పాదాచారులు, వాహనదారులు ప్రతినిత్యం ఈ మట్టి రోడ్లపై నుంచి వెలుతుంటారు. ఈ మట్టి రోడ్ల వల్ల దుమ్ము, ధూళీ ఇళ్లలోకి చేరడంతో చిన్నపిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని మణికంఠకాలనీ, విద్యానగర్, ఎల్ఐసీ కాలనీలలో మట్టి రోడ్లతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్ల పైకి మురికినీరు చేరడంతో కాలనీవాసులకు అవస్థతలు తప్పడంలేదు. దీంతో చెత్తచెదారం రోడ్లపై పడడంతో పాటు మురుగునీరుతో రోగాలబారిన పడే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన కాలనీ పరిస్థితిపై అధికారులు స్పందించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

ఇబ్బందుల్లో ప్రజలు...

పట్టణంలోని మణికంఠకాలనీ, విద్యానగర్, ఎల్ఐసీ కాలనీలో ఏళ్ల తరబడి రోడ్లు సరిగా లేకపోవడంతో కాలనీ ప్రజలు అవస్థతలు ఎదుర్కొంటున్నారు. మట్టిరోడ్లు గుంతలమయంగా మారడంతో చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు చేరడంతో రోడ్లు బురదమయం అవుతున్నాయి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరుతుంది. దీంతో దోమలు వ్యాప్తి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. మురుగు నీరు నిలవడం వల్ల సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



మట్టి రోడ్లతో గుంతలమయంగా ఉన్న రోడ్డు

సీసీ రోడ్డు నిర్మించాలి......



మా కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో మట్టిరోడ్డుపై ఉన్న దుమ్ము, దూళీ ఇళ్లలోకి చేరుతుంది. కొద్దిపాటి నీరు నిలిచిన రోడ్డంతా బురదమయం అవుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి.

– రంజిత్‌కుమార్, కాలనీవాసి

అధికారులు పట్టించుకోవడం లేదు...



మణికంఠకాలనీ, ఎల్ఐసీ కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు లేక తీవ్ర అవస్థతలు పడుతున్నాం. ఈ విషయాన్ని పలు మార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు తమ కాలనీ బాధలను గుర్తించి ఆదుకోవాలి.

– మహేష్, సిద్దిపేట



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి–బెజ్జంకి క్రాసింగ్‌కు వెళ్లే దారిలో కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డు పైన పడ్డ సిమెంట్‌ను తొలగించక పోవడంతో గట్టిపడి రవాణాకు తీవ్ర అసౌకర్యంగా మారింది. రాత్రి వేళల్లో ప్రయానించడం కష్టంగా ఉంది. అధికారులు స్పందించి వాటిని తొలింగేలా చూడాలి.

–రమేష్, బెజ్జంకి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

న్యూస్ బాక్స్

టీఆర్ఎస్ పాలనలో ప్రజలకు రక్షణ కరవు

సిద్దిపేటటౌన్: టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజానీకానికి రక్షణ కరవైందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరుపై, పోలీస్ రాజ్యంపై మండిపడ్డారు. అధికార పార్టీకి చెందిన నాయకులే ఇసుక మాఫియా చేస్తూ అమాయకుల ప్రాణాలు బలితీసుకుంటున్నారని ఆరోపించారు. ఇన్ని అరాచకాలు రాష్ట్రంలో జరుగుతున్నా సీఎం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి అత్తుఇమాం, ఎన్ఎస్‌యూఐ నాయకుడు దాసరి రాజు ఉన్నారు.

లబ్ధిదారులకు నగదు అందజేత

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన 16 మంది లబ్ధిదారులకు రూ.12వేల చొప్పున నగదును సర్పంచ్ అరుణ నగదు అందజేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డితో కలిసి నగదును అందజేసిన ఆమె అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గంగాధర్, నాయకులు పొన్న పరమేశ్వర్, అవుశర్ల కిషోర్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నాలపై ఆరోపణలు తగవు

చేర్యాల(సిద్దిపేట): మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యపై జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని, పొన్నాలను విమర్శిస్తే జనగామ నియోజకవర్గ ప్రజలు ఊరుకోరని టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ ముస్త్యాల కిష్టయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్యపంతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు ఆది శ్రీనివాస్, ఎండీ.కీజర్, ముస్త్యాల యాదగిరి, కురపాటి మధుసూదన్, కాటం శ్రీనివాస్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మహిళా రైతుల క్షేత్ర సందర్శన

చిన్నకోడూరు(సిద్దిపేట): ఐఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ, నాబార్డుల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా మండల పరిధిలోని మెట్‌పల్లిలో మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం నంగునూరు మండలం వెంకటాపూర్‌లో సాగవుతున్న కూరగాయల సాగుపై క్షేత్ర సందర్శన చేశారు. రైతులు పండిస్తున్న టమాట, బీరకాయ, కాకరకాయతో పాటు పందిరి విధానంతో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. పందిరి విధానంతో మంచి దిగుబడులు సాధిస్తున్నట్లు రైతులు వెల్లడించారు. అనంతరం ఉద్యానవన శాఖ అధికారి భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రాజలింగం, కోఆర్డినేటర్ బాలకృష్ణ, ఆదర్శ రైతు నర్సింహ్మారెడ్డితో పాటు మహిళా రైతులు పాల్గొన్నారు.



టమాట సాగును పరిశీలిస్తున్న మహిళా రైతులు

ఉద్యమకారునికి సముచిత స్థానం

చిన్నకోడూరు(సిద్దిపేట): తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ పదివి రావడం పట్ల ఆయన స్వగ్రామమైన గంగాపూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గంగాపూర్‌లో గ్రామ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ముత్యం రామాగౌడ్, గ్రామస్తులు పన్యాల లింగారెడ్డి, రాజయ్య, శంకరయ్య తదితరలు మాట్లాడారు.

మార్కెట్ యార్డుల పనితీరుపై అధ్యయనం

నంగునూరు(సిద్దిపేట): పొరుగు రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల పని తీరుపై అధ్యయనం చేస్తామని నంగునూరు ఏఎంసీ చైర్మన్ సంగు పురేందర్ అన్నారు. యార్డుల పనితీరును తెలుసుకునేందుకు శుక్రవారం సిద్దన్నపేట మార్కెట్‌యార్డు నుంచి 12 మంది డైరెక్టర్లు ఆంధ్రప్రదేశ్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పురేందర్ మాట్లాడారు.

గుర్రాలగొంది అభివృద్ధి భేష్

చిన్నకోడూరు(సిద్దిపే): మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామాన్ని శుక్రవారం తెలంగాణ జాగృతి ప్రతినిధులు సులిగే శ్రీనివాస్, వేణుగోపాల్‌లు సందర్శించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. శ్మశానవాటిక, ఇంటింటికీ నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, హరితహారంలో నాటిన మొక్కలు పరిశీలించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు, ఉచిత వైఫైలను పరిశీలించారు. సీసీ రోడ్లు, డిజిటల్ తరగతులు పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ ఆంజనేయులును అభినందించారు. మంత్రి హరీశ్‌రావు, దాతలు రవీందర్‌రావుల సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని వారికి వివరించారు.

రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం

నంగునూరు(సిద్దిపేట): గొల్లకుర్మల రిజర్వేషన్ల కోసం అందరూ కలసికట్టుగా పోరాటం చేయాలని కుర్మ సంఘం మండలాధ్యక్షుడు బెదురు తిరుపతి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం నంగునూరులో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు యాదమల్లు, ఉపాధ్యక్షుడు దేవయ్య, అచ్చిన మల్లయ్య, జాప రాములు, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పర్మినెంట్ చేయాలి



నంగునూరు(సిద్దిపేట): 23 సంవత్సరాలుగా ఖాత ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్‌గా పని చేస్తున్నా. మమ్మల్ని పార్ట్‌టైం స్వీపర్లుగా గుర్తించిన ప్రభుత్వం అరకొర వేతనాలు చెల్లిస్తోంది. ఉద్యోగం పర్మినెంట్ అవుతుందని ఆశగా చూస్తున్నా కల సాకారం కాలేదు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికై నా పార్ట్‌టైం స్వీపర్లను పర్మినెంట్ చేయాలి.

– కట్కూరి యాదగిరి, ఖాత

సిద్దిపేట మార్కెట్‌యార్డులో శుక్రవారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సానుభూతి సభ కార్యక్రమంలో అనాథ పిల్లల భావోద్వేగాలు పలువురిని కంటతడి పెట్టించాయి. పలువురు అనాథ పిల్లలు తల్లిదండ్రులు లేకపోవడంతో తాము ఎదుర్కొంటున్న బాధలను చెప్పకుంటూ కంటతడి పెట్టారు. దీంతో బాల వికాస సభ్యులు వారిని అక్కున చేర్చుకొని మేమున్నాం అంటూ ఓదార్చారు. దీంతో కార్యక్రమానికి హాజరైన మహిళలు కూడా కంటతడి పెట్టారు. అనంతరం పిల్లలకు మహిళలు గోరుముద్దలు తినిపిస్తూ తల్లిదండ్రులు లేరని బాధపడొద్దని, అమ్మలం మేమున్నామని భరోసా ఇచ్చారు.

- ఫొటోలు: కె.సతీష్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట



సభకు హాజరైన మహిళల కంటతడి, ఓ చిన్నారిని ఓదారుస్తున్న మహిళ



అమ్మా అని పిలిచి..

పుల్లూరు బండ జాతరకు వేలం

సిద్దిపేటరూరల్: మాఘ అమవాస్యను పురస్కరించుకొని జరగనున్న పుల్లూరు బండ జాతరకు శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ నెల 18 నుంచి జరగనున్న శ్రీలక్ష్మి నరసిహ స్వామి పుల్లూరు బండ జాతర ఉండడంతో కొబ్బరికాయలు, లడ్డు, పులిహోరా, పార్కింగ్ తదితర వాటికి వేలం నిర్వహించారు. ఇందులో తైబజార్ రూ.33 వేలు, కొబ్బరికాయలకు రూ.71వేలు, పార్కింగ్‌కు రూ. 55వేల 500, లడ్డూ ప్రసాదాలకు రూ. 90 వేలు చొప్పున వేలం వేశారు. గ్రామ సర్పంచ్ సరోజన అంజనేయులు, ఎంపీటీసీ సంతోషి, గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్లు, అర్చకులు, గ్రామ కుల సంఘాల పెద్దలు, పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు

డయాలసిస్ సెంటర్‌కి మరో 5 యూనిట్లు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట జిల్లా ఆస్పత్రిలోని డయాలసిస్ సెంట ర్‌లో మరో 5 యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్, డయాలసిస్ సెంటర్ రాష్ట్ర ఇన్‌చార్జీ డాక్టర్ అశోక్ తెలిపారు. ప్రస్తు తం అందుతున్న ఐసీయూ, బ్లడ్ కంపౌండ్స్ సెంటర్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి హరీశ్‌రావు కృషితో రాష్ట్రంలోనే మొట్ట మొదటి డయాలసిస్ సెంటర్‌ను, ఐసీయూలను ఏర్పా టు చేశామన్నారు. మంత్రి ఆదేశాలనుసారం డయాలసిస్ సెంటర్‌లో మరో 5 యూనిట్లు ఏర్పాటు చేయుటకు స్థలాన్ని పరిశీలించినట్టు తెలిపారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మంత్రి ఓఎస్‌డీ బాల్‌రాజు, ఆస్పత్రి సూపరింటెండెంట్ నర్సింహ్మాం, డాక్టర్ క్రాంతికుమార్‌లు ఉన్నారు.



ఆస్పత్రిని సందర్శిస్తున్న డాక్టర్ అశోక్. ఓఎస్‌డీ బాల్‌రాజు, సూపరింటెండెంట్ నర్సింహం

ఏటీఎల్‌కు జిల్లాలో రెండు స్కూళ్లు ఎంపిక

సిద్దిపేట ఎడ్యుకేషన్: అటల్ టింకరింగ్ ల్యాబోరేటరీస్ (ఏటీఎల్) పథకానికి జిల్లా నుంచి రెండు పాఠశాలలు ఎంపికయ్యాయి. ఇందిరానగర్ జడ్పీహెచ్‌ఎస్‌తో పాటు మండలంలోని ఇర్కోడు మోడల్ స్కూల్‌లు ఎంపికయినట్టు పాఠశాలల హెచ్‌ఎంలు రామస్వామి, నాగరాజులు శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కో పాఠశాలకు ల్యాబరేటరీ సౌకర్యానికి రూ. 20లక్షల నిధులు అందుతాయని తెలిపారు. అయితే పూర్తి స్థాయి ల్యాబ్ ఏర్పాటుకు రూ. 10లక్షలు, 5 సంవత్సరాల పాటు ల్యాబ్ నిర్వహణకు రూ. 10లక్షల నిధులు కేటాయించినట్టు వారు తెలిపారు. త్వరలో ఆన్‌లైన్ టెండర్లను నిర్వహించి పాఠశాలలో ల్యాబ్ సౌకర్యాలను ఏర్పాటు చేయనునన్నట్టు వారు తెలిపారు.

టెక్నికల్ అసిస్టెంట్ల క్యాలెండర్ ఆవిష్కరణ

సిద్దిపేటటౌన్: ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ యూనియన్ 2018 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ స్వామి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్, మహేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రమేష్, రాజ్‌వీర్, సుభాష్, రాజు ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్, డీఆర్‌డీవో

పొలంలో పడి యువరైతు మృతి

రాయపోలు(దుబ్బాక): వ్యవసాయ పొలంలో పడిపోయి యువరైతు మృతిచెందిన ఘటన దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన పిట్ల వేణు(30) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. అకస్మాత్తుగా పొలంలో పనిచేస్తూ కిందపడిపోయి చనిపోయినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



హత్య కేసులో యావజ్జీవ శిక్ష

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్‌లో మూడేండ్ల కిందట భార్యను హత్య చేసిన ఘటనలో నిందితునికి న్యాయస్థానం యావజ్జీవ శిక్షను ఖరారు చేసినట్టు శుక్రవారం స్థానిక ఎస్‌ఐ అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.... 2005లో మృతురాలు వినోదకు కందుకూరి శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. అప్పట్లో అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధిస్తూ మరోవైపు రాధిక అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలోనే 2015 మే 5న చంద్లాపూర్‌లో భార్య వినోద నివాస ముంటున్న ఇంటికి వచ్చి గొడవ పడి బెల్ట్‌తో మెడకు ఉరివేసి హత్య చేశాడు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదయింది. ఇరువురివాదనలు విన్న కోర్టు నిందితుడు శ్రీనివాస్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు ఎస్‌ఐ తెలిపారు.

గల్ఫ్‌లో 87,64,829 మంది భారతీయులు



గల్ఫ్ దేశాల సహకారమండలిలోని (గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ –జీసీసీ) ఆరు దేశాలలో ప్రవాస భారతీయుల జనాభా 87 లక్షల 64 వేల 829కు చేరిందని లోక్ సభలో జితేంద్ర చౌదరి అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ డిసెంబరు 27న లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సౌదీ అరేబియాలో 32,53,901 మంది, యూఏఈలో 28 లక్షలు, కువైట్‌లో 9,17,970, ఒమన్‌లో 7,83,040, ఖతార్‌లో 6.97 లక్షలు, బహరేన్‌లో 3,12,918 మంది ప్రవాస భారతీయులు ఉన్నారని తెలిపారు. ఆరు గల్ఫ్ దేశాలలో 11,774 మంది భారత సంతతి ప్రజలు ఉన్నట్టు చెప్పారు. ప్రపంచంలోని 208 దేశాలలో ఎన్నారైలు, పీఐఓలు కలిపి 3 కోట్ల 12 లక్షల 33 వేల 234 మంది భారత ప్రవాసులున్నారని ప్రకటించారు. ఇందులో కోటి 33 లక్షల 27 వేల 438 మంది ప్రవాస భారతీయులు, కోటి 79లక్షల 5వేల 796 మంది భారత సంతతి ప్రజలు ఉన్నారని వివరించారు.

ప్రవాసీ భారతీయ దివస్‌కు భారత సంతతి పార్లమెంటేరియన్లు

జనవరి 9న ఢిల్లీలో నిర్వహించనున్న ప్రవాసీ భారతీయ దివస్‌కు ప్రపంచంలోని వివిధ దేశాలలో ఉన్న భారత సంతతికి చెందిన 285 మంది పార్లమెంటేరియన్లను భారత ప్రభుత్వం ఆహ్వానించింది. ఇప్పటివరకు 125 మంది పార్లమెంటేరియన్లు తమ సమ్మతిని తెలియజేశారని విదేశాంగ శాఖలోని ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వర్ మూలే తెలిపారు. భారత ప్రభుత్వం దౌత్యాన్ని ప్రజాపక్షం చేసిందని, భారత సంతతితో పరస్పరం అభిప్రాయాలను పంచుకోవడం, మాతృభూమితో వారి బంధాన్ని దృఢపరచడం తమ లక్ష్యమని అయన అన్నారు. విదేశాల్లోని భారతీయుల కోసం తక్షణం స్పందించే ఆన్‌లైన్ వ్యవస్థ 'మదద్' (కాన్సులర్ సర్వీసెస్ మేనేజ్‌మెంట్ సిస్టం) ద్వారా 26 వేల ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో 21 వేలు పరిష్కరించామని వివరించారు.

ఖతార్‌లో ఎన్నారైలకు దౌత్య సేవలు

ఖతార్ దేశ రాజధాని దోహాలోని ఇండియన్ ఎంబసీ (భారత దౌత్య కార్యాలయం) అధికారులు ఈనెల 12న శుక్రవారం అల్ బనూష్ క్లబ్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాన్సులర్ క్యాంపు (దౌత్య సేవల శిబిరం) నిర్వహిస్తారు. ఎన్నారైలు వారి పాస్‌పోర్ట్, దౌత్య సంబంధ సేవలు గురించి, వేతనాలు తదితర సమస్యల గురించి అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు ఎంబసీ హెల్ప్‌లైన్ నంబర్ **+97455808254** ఇ–మెయిల్: labour.doha@mea.gov.inకు సంప్రదించవచ్చు.

సౌదీలో 'ప్రవాసీ ప్రజావాణి'

సౌదీ అరేబియాలోని జిద్దా ఇండియన్ కాన్సులేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 12న శుక్రవారం 'కాన్సులేట్ ఎట్ యువర్ డోర్' (మీ ముంగిట్లోకి దౌత్య కార్యాలయం) కార్యక్రమాన్ని భారత దౌత్య అధికారులు నిర్వహిస్తున్నారు. అభాలోని ఖమీస్ ముషాయిత్‌లో 054 6722909, మక్కాలోని ఇండియన్ హజ్ మిషన్‌లో 012 5603580, నజరాన్‌లో 017 5221949 నంబర్లలో సంప్రదించవచ్చు.

సేకరణ: మంద భీంరెడ్డి, అధ్యక్షులు, ప్రవాసీ మిత్ర

నిర్దిష్ట విధానం కావాలి

- శిక్షణ లేక కూలీలుగా వెళ్తున్న యువత
- సరైన ఉపాధి దొరకక అఘాయిత్యాలు
- కేరళ తరహా విధానం రూపొందించాలి
- వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు

ఉపాధి వేటలో ఎడారి దేశాల బాటపడుతున్న నిరుద్యోగ యువత కొందరు నకిలీ ఏజంట్ల చేతుల్లో మోసపోయి నష్టపోతుంటే.. మరికొందరు జీతాలు సరిగా రాక.. అప్పులు తీరక.. అనారోగ్య కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. ఇక్కడి నుంచి వెళ్లేవారికి స్కిల్ డెవలప్‌మెంట్ లేకపోవడంతో ఎక్కువ శాతం కూలీ పనులే చేస్తున్నారని అన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రంగా పోరాటాలు చేస్తున్న నర్సింహనాయుడు తన అభిప్రాయాలను 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

- కొండవీటి సురేష్‌కుమార్, ఆర్మూర్

SAKSHI INTERVIEW

గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్తాన్, ఇజ్రాయిల్, సింగపూర్, మలేసియా తదితర దేశాలకు తెలంగాణ నుంచి యువత ఉపాధి కోసం వెళ్తున్నారు. కానీ నిరక్షరాస్యులు, శిక్షణ లేనివారు కావడంతో 90 శాతం మంది కూలీలుగానే వెళ్తున్నారు. కేరళ రాష్ట్రీయులు మాత్రం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు పూర్తి చేసుకొని గల్ఫ్ దేశాలకు వెళ్లడంతో మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. మనవారికి సరైన శిక్షణ లేక పనులు సరిగా దొరకడం లేదు. దీంతో చేసిన అప్పులు తీరక స్వదేశానికి వచ్చిన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని మృతదేహాలను స్వదేశాలకు తరలించడానికి నెలల తరబడి ఎదురు చూసే దయనీయ స్థితిని చూశాము. 2013లో వలసదారుల సంక్షేమ, హక్కుల వేదికను ఏర్పాటు చేసి కొన్ని గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ప్రతి నెల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాము. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గల్ఫ్ మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారాన్ని అందజేసేవారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచు తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా ఇప్పటికీ అమలు కాలేదు. అంతే కాదు.. గత


కోటపాటి నర్సింహనాయుడు

ప్రభుత్వాలు ఇచ్చిన తరహాలో లక్ష రూపాయలు కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన 2 జూన్ 2014 నుంచి 2 అక్టోబర్ 2017 నాటికి 431 మంది తెలంగాణ ప్రజలు గల్ఫ్‌లో మృత్యువాత పడ్డట్లు రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ధ్రువీకరించింది. వీరిలో ఒక్క కుటుంబానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయమూ అందజేయలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని మృతదేహాలను వెంటనే స్వగ్రామాలకు చేర్చుతున్నప్పటికీ వారి కుటుంబాలకు భరోసా కల్పించడంలో విఫలమవుతుతోంది.

కేరళ, పంజాబ్ తరహాలో..

గల్ఫ్ దేశాల్లో సంక్షోభం గురించి తెలియక ఉపాధి వేటలో ఏడారి దేశాలకు వెళ్లి కష్టాలపాలవుతున్న రాష్ట్ర నిరుద్యోగులను ఆదుకోవడానికి ఒక ప్రత్యేక విధానమంటూ లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేరళ, పంజాబ్ రాష్ట్రాల తరహాలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, ప్రతి ఏటా వంద కోట్ల రూపాయల నిధిని కేటాయించడం లాంటి చర్యలు తీసుకోవాలి. నకిలీ ఏజంట్లను కఠినంగా శిక్షించడంతో పాటు ప్రత్యేక వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే విదేశాల్లో ఉద్యోగావకాశాలను తెలియపరచాలి. యువతకు అందుకు తగ్గ శిక్షణ ఇచ్చి ఉపాధి కోసం విదేశాలకు పంపే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. గల్ఫ్ దేశాల్లో అనారోగ్యం, ఉద్యోగపరంగా సమస్యలతో నష్టపోయి తిరిగి స్వదేశానికి వచ్చిన వారికి పావలా వడ్డీతో రుణాలు అందజేసి స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించి వారి జీవితాలకు భరోసా కల్పించాలి. గల్ఫ్ దేశాలలో సంపాదించి తెలంగాణ రాష్ట్రానికి మన వాళ్లు ప్రతీ నెల పంపిస్తున్న డబ్బుపై పన్నుల రూపంలో వందల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితుల సంక్షేమం గురించి కూడా ఆలోచించాలి. గల్ఫ్ మృతుల కుటుంబాలకు పింఛన్‌ను అందజేయాలి.

వైద్యం అందని దైన్యం

- దుబాయ్‌లో గాయపడిన సిరిసిల్లవాసి
- అచేతనంగా స్వగ్రామానికి
- ఆదుకునే వారి కోసం ఎదురుచూపు

పాలమాకుల శేఖర్, సిరిసిల్లటౌన్:

నా పేరు చిలుముల చంద్రశేఖర్. మాది సిరిసిల్ల పట్టణం బీవైనగర్. స్వర్ణకారుడిగా పనిచేస్తూ నా భార్య అరుణ, కొడుకులు సాయికుమార్, తేజలను పోషించుకునే వాడిని. పదేళ్ల క్రితం కులవృత్తికి పనులు తక్కువయ్యాయి. పిల్లల భవిష్యత్తు కోసం దుబాయ్ పోయి సంపాదించాలనుకున్న. కోనరావుపేట మండలం కనగర్తికి చెందిన ఓ ఏజెంటు రూ.1.30లక్షలను తీసుకుని దుబాయ్‌కి పంపిండు. అక్కడ ఆంధ్రాకు చెందిన అన్‌లైసెన్స్‌డ్ ఏజెంటు నన్ను మూడు నెలలు ఏ పనీ లేకుండా తిప్పిండు. చేతిల డబ్బుల్లేకుండా అక్కడ చాలా రోజులు పస్తులుంటూ.. తెలుగు వారి వద్ద తలదాచు కునేటోన్ని. ఆ తర్వాత ఏమైందో గానీ అతని ఫోన్ స్విచ్చాఫ్ చేసి ఎక్కడికో పారిపోయిండు. అక్కడ మనవాళ్లు నా పరిస్థితి తెలుసుకుని ఎక్కడైనా పని ఉంటే చెప్పేటోళ్లు. లేకుంటే రూములోనే ఉండేటోన్ని. కొద్ది రోజులకు మన తెలుగోళ్ల సాయంతో ఓ కంపెనీలో చేరాను. మూడున్నర సంవత్సరాలు కార్పెంటర్ పనిచేసిన. యజమానులు జీతం సరిగా ఇవ్వక పోయేటోళ్లు. కంపెనీలో చేరేటప్పుడు నెలకు రూ.1200 దర్‌హమ్‌లు ఇస్తానన్నరు. కానీ నాలుగు నెల్లకోసారి కూడా జీతం ఇచ్చేటోళ్లు కాదు. తర్వాత ఖల్లవెళ్లి వీసాతో కార్పెంటర్ పనులే చేసేటోన్ని. నన్ను అక్కడ పనిలో పెట్టిన సబ్‌కాంట్రాక్టర్ నాకు డబ్బులు సరిగా ఇచ్చేటోడు కాదు. కచ్చితంగా జీతం ఇవ్వాలని నిలదీస్తే.. జైలుకు పంపుతానని బెదిరించిండు. ఇట్లా నేను అక్కడ ఏజెంట్ల వద్ద రూ.23వేల దర్‌హమ్స్ మునిగాను. డిసెంబర్ 5న ఓ భవనంలో సీలింగ్ పనులు చేస్తూ నిచ్చెన జారీ కిందపడి పోయాను. సబ్‌కాంట్రాక్టర్ ఆసుపత్రికి తీసుకుపోయిండు. కేవలం మందులు మాత్రమే ఇప్పించిండు. కాలి ఎముక మూడుముక్కలైందని అక్కడి డాక్టర్లు చెప్పగా.. రూ.10 వేల దర్‌హమ్స్ ఖర్చుయితాయన్నరు. చేసేది లేక నా పరిస్థితిని ఇంటివాళ్లకు చెప్పుకున్నా. పొత్తూరుకు చెందిన రవీందర్‌రెడ్డికి మావాళ్లు చెబితే.. ఆయన గల్ఫ్ కార్మిక నాయకుడు అడవి పదిరకు చెందిన మహేందర్‌రెడ్డి, షార్జాలో ఉన్న ముస్తాబాద్‌కు చెందిన జనగామ శ్రీనివాస్, ఢిల్లీకి చెందిన గిరీష్‌పంత్‌కు సమాచారం ఇచ్చారు. వారి సాయంతో ఎంబసీకి పోయి నా పరిస్థితిని వివరించగా.. ఎంబసీ వారు మానవతా దృక్పథంతో ఉచిత విమాన ప్రయాణ టికెట్ ఇచ్చి పంపారు. కాలికి ఆపరేషన్ చేయించుకోవాలంటే చేతిలో చిల్లిగవ్వలేదు. మంచం పట్టిన నాకు భార్య, పిల్లలు సేవలు చేస్తున్నారు. ఇప్పుడు నేను ఎట్లా నడిచి వారిని సాదుకోవాలి. కరీంనగర్ ఆసుపత్రికి పోతే ఆరోగ్యశ్రీ ఈ ఆపరేషన్‌కు వర్తించదన్నారు. రూ.80వేలు ఖర్చవుతుందట. ప్రభుత్వం ఆదుకోవాలి.

> **ఉన్న ఊర్లో పనుల్లేక పొట్ట చేతబట్టుకుని పోయిన బడుగు జీవి అక్కడ పనికోసం ఎన్నో అవస్థలు పడ్డాడు. ఏదో ఒక పనిలో కుదిరిన ఆయనను విధి వెంటాడింది. నిచ్చెన జారి కిందపడిపోయాడు. ఆ ప్రమాదంలో కాలు విరిగితే పనిలో పెట్టుకున్న కంపెనీ కనీసం వైద్యం కూడా చేయించలేదు. దూర దేశంలో పడిన కష్టాలు ఆయన మాటల్లోనే..**


దుబాయ్‌లో చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న జనగామ శ్రీనివాస్, గిరీష్‌పంత్

ఆగమైపోయే..!



అప్పాయపల్లిలో తీసిన సొరంగం

అదో చిన్న పల్లెటూరు. వంద కుటుంబాలు.. ఐదొందల జనాభా. దాదాపుగా అన్నీ రైతు కుటుంబాలే. ఒక్కసారిగా ఆ ఊరు కుదుపునకు గురైంది. గత ప్రభుత్వం చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు సొరంగ మార్గం పంటపొలాలను ఛిద్రం చేస్తే.. ఇటీవల మంజూరైన కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌తో భూములతో పాటు నివాస గృహాలను ఊడ్చేస్తుంది. ఊరి నడిబొడ్డు నుంచి రైల్వేలైన్ వెళ్తుండడంతో ఆ పల్లె ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. దౌల్తాబాద్ మండలం అప్పాయపల్లి గ్రామ స్థితిపై ప్రత్యేక కథనం..

- నాడు 'ప్రాణహిత-చేవెళ్ల', నేడు 'కొత్తపల్లి-మనోహరాబాద్'
- అప్పాయపల్లిని కబళిస్తున్న అభివృద్ధి పనులు
- ఇళ్లతో పాటు పొలాలు కోల్పోతున్న రైతులు

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్ మండలంలోని అప్పాయపల్లి గ్రామం బేగంపేట పంచాయతీ పరిధిలోనిది. ఇక్కడ సుమారు వంద కుటుంబాలు నివాసముంటున్నాయి. 564 మంది జనాభా ఉంది. అప్పాయపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న 300 ఎకరాలతో పాటు బేగంపేట రెవెన్యూ శివారులోని పొలాలను ఇక్కడి రైతులు సాగుచేస్తుంటారు. పూర్తిగా వ్యవసాయ కుటుంబాలుండే అప్పాయపల్లిలో వర్షాధార పంటలకు తోడు బోరుబావుల కింద కూరగాయ పంటలు, వరి తదితర పంటలు సాగుచేస్తుంటారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు పయనిస్తున్న గ్రామం ఒక్కసారిగా కుదుపునకు గురైంది.

ప్రాజెక్టు సొరంగంతో..

గత ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు చేపట్టింది. గజ్వేల్ మండలం గిరిపల్లి నుంచి ప్రాజెక్టు సొరంగం ద్వారా కాలువ పనులు చేపట్టారు. ఆ సొరంగం అప్పాయపల్లి శివారులో పైకి తీశారు. అప్పాయపల్లిలోని సొరంగం నుంచి తీసిన మట్టి డంప్ చేయడంతో పాటు కాలువ కోసం 50 ఎకరాల వరకు భూమి సేకరించారు. దీంతో పంటలు వేసుకునే పొలాలు సొరంగంగా మారిపోయాయి.

కూల్చివేయనున్న 44 నివాసాలు..

సాగునీటి ప్రాజెక్టుతో గ్రామంలోని రైతులు వ్యవసాయ భూములు కోల్పోతే.. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ ఊరినే కబళిస్తోంది. గ్రామం నడిబొడ్డు నుంచి రైల్వేలైన్ వెళ్తుండడంతో 44 ఇళ్లు కూల్చేయనున్నారు. వీటితో పాటు అప్పాయపల్లి రైతులకు చెందిన 100 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు రైల్వేలైన్‌లో సదరు శాఖ సేకరించింది. ప్రస్తుతం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అప్పాయపల్లితో పాటు బేగంపేట శివారులోని వ్యవసాయ భూములను స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం.. రైల్వేలైన్ నిర్మాణం ప్రారంభించింది. అప్పాయపల్లి, బేగంపేట శివార్లలో సుమారు 5 కి.మీ.ల మేరకు రైల్వేలైన్ వెళ్లనుంది. దీంతో పాటు ఇటీవల ఉరుము లేని పిడుగులా మరో వార్త ఇక్కడి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. అప్పాయపల్లి గ్రామం ఉన్న చోట రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసేందుకు అధికారులు సర్వే చేశారని గ్రామస్తులు వెల్లడించారు. అదే జరిగితే ఊరంతా ఖాళీ చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది.

చాలీచాలని పరిహారం

ప్రాణహిత-చేవెళ్ల సొరంగం, రైల్వే లైన్‌లో భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నామమాత్రపు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంది. సాగునీటి ప్రాజెక్టు భూసేకరణకు పట్టాభూమికి రూ.4 లక్షల చొప్పున, అసైన్డ్ భూమి రూ.3 లక్షల చొప్పున మాత్రమే పరిహారం చెల్లించారు. అలాగే రైల్వేలైన్‌లో భూబాధితులకు పట్టా భూమికి రూ.4.5 లక్షల చొప్పున చెల్లించారు. ఇక ఇళ్లు కోల్పోయిన వారికి ఆర్అండ్‌బీ అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం గరిష్టంగా రూ.6 లక్షల వరకు మాత్రమే పరిహారం చెల్లించారు. ఊరికి రెండువైపుల నుంచి రైల్వేలైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇక ఇళ్లు కూల్చడమే తరువాయి. ఫలితంగా పలువురి రైతుల పరిస్థితి దారుణంగా మారింది. వ్యవసాయ భూమితో పాటు ఇళ్లు కూడా కోల్పోవాల్సి వస్తోంది.



నిర్మాణంలో రైల్వే మార్గం



రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా కొనసాగుతున్న బ్రిడ్జి పనులు

ఉన్నదాంట్లో సాగుచేసుకుంటున్నం



మాకు నాలుగెకరాల భూమి ఉండేది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాల్వ కోసమని ఎకరన్నర భూమిని ఐదేళ్ల కిందట అధికారులు స్వాధీనం చేసుకున్నరు. రెండేళ్ల కింద రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇచ్చారు. ఉన్న భూమిలోనే సాగుచేసుకోవాల్సి వస్తుంది. ఇక్కడి నుంచి మరో కాల్వ వస్తుంది. ఉన్న భూమి కూడా పోతదంటున్నరు. ఏం చేయాలో పాలుపోవడం లేదు. అప్పటికే భూమి పోయిందన్న బెంగతో నా భర్త చనిపోయిండు.

– సంటోల్ల లక్ష్మి, రైతు, అప్పాయపల్లి.

ఇళ్లు, పొలం పోయింది

మేము ముగ్గురం అన్నదమ్ములం. ఏడెకరాల భూమిని సాగుచేసుకుని బతుకు సాగించినం. చిన్నప్పటి నుంచి పూరిగుడిసెల్లో నివాసముండేటోళ్లం. ఐదారేళ్ల కిందటే ఎంతో కష్టపడి ఇళ్లు నిర్మించుకున్నం. ఇప్పుడు రైల్వేలైన్ వచ్చింది. మా కుటుంబాలను ఆగం చేసింది. మా వ్యవసాయ భూమి నుంచి 600 మీటర్ల పొడవుతో రైల్వేలైన్ వెళ్తుంది. మా భూమి ముక్కలైంది. లైన్‌కు రెండువైపులా ముక్కలుగా మిగిలిపోయింది. మా ముగ్గురి ఇళ్లు కోల్పోతున్నాం. ఊరిలో రైతులుగా ఉన్న మా కుటుంబం ఇప్పుడు కూలీలుగా మారిపోయింది. నామమాత్రంగా ఇచ్చిన పరిహారం ఎందుకు పనికిరాకుండా పోయింది.

– రామన్నగారి ఎల్లయ్య, రైతు, అప్పాయపల్లి.

ప్రభుత్వం ఆదుకోవాలి



మా పంచాయతీ పరిధిలోని అప్పాయపల్లి అప్పుడు అవస్థలో పడిపోయింది. రైల్వేలైన్‌తో పాటు సాగునీటి ప్రాజెక్టులో గ్రామంలోని సగానికి పైగా భూములు రైతులు కోల్పోయారు. అలాగే సగం వరకు ఊరు ఖాళీ అయిపోతుంది. భూసేకరణకు ప్రభుత్వం పరిహారం చాలా తక్కువ మొత్తంలో ఇచ్చింది. మరింత పరిహారం ఇచ్చిన ఆదుకోవాలి. ఇళ్లు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే రామలింగారెడ్డి హామీ ఇచ్చి.. మంజూరు చేయించారు.

– లచ్చయ్య, సర్పంచ్, బేగంపేట.

విజయానికి తొమ్మిది సూత్రాలు

- భయం వీడితే పరీక్షల్లో మంచి ఫలితాలు
- ప్రణాళికాబద్ధంగా చదవడమే అత్యంత ముఖ్యం
- సమయం, ఆహారపు అలవాట్లు కూడా కీలకమే
- పది, ఇంటర్ విద్యార్థులకు నిపుణుల సూచనలు

టేక్మాల్ (మెదక్): ఓటమి బాధపెడితే.. విజయం ఉత్సాహం ఇస్తుంది. లోటుపాట్లను సరిదిద్దుకుంటే విజేతలుగా నిలవడం కష్టమేమీ కాదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలు దగ్గరపడుతున్నాయి. ఈనేపథ్యంలో చాలామంది విద్యార్థుల్లో ఏదో తెలియదని భయం ఉంటోందని.. ప్రణాళికాబద్ధంగా చదివితే ఆ భయం పోతోందంటున్నారు మానసిక నిపుణులు. మార్కుల కోసం విద్యాసంస్థలు, తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి తీసుకురావడం సరైన పద్ధతి కాదని వారు సూచిస్తున్నారు. పరీక్షా సమయంలో డాక్టర్ ఇర్షద్ అందిస్తున్న తొమ్మిది సూత్రాలు..

ఆలోచన ధోరణి

పరీక్షలంటే అనవసరపు భయాలకు గురికాకుండా 'నేను విజయం సాధించగలను. మంచిమార్కులు తెచ్చుకుంటాను.' అనే నమ్మకంతో చదవాలి. ఏదైనా సాదించగలననే పట్టుదల విద్యార్థుల్లో ఉండాలి. పరీక్షలు బాగా రాయగలవని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. కానీ, మార్కులు రావడం లేదని, చదవడం లేదని పిల్లలను వేధించకూడదు.

ప్రణాళిక

ఏ సబ్జెక్ట్ ఎప్పుడు చదవాలి, ఎంత సమయం కేటాయించాలి, ఏ టాపిక్‌పై దృష్టిపెట్టాలి, వారంలో ఏం చదవాలి అనే ప్లానింగ్ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే సబ్జెక్టుపై పట్టు పెరుగుతుంది. దీంతో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరగడంతో పాటు చదివింది అర్థమవుతుంది. ప్లాన్ లేకుండా చదివితే ఒత్తిడికి గురికావాల్సిందే.

సమయపాలన:

రోజుకు 24 గంటల 86 వేల 400 సెకండ్ల సమయం ఉంటుంది. చదవడానికి సమయం లేదనుకోవడం పొరపాటు. నిద్ర, చదువుకోవడం, సేద తీరడం, స్నేహితులతో సరదాగా గడపడం.. అనేది టైం ప్రకారం ఉండాలి. సమయం పాటించే విద్యార్థిపై ఒత్తిడి ఉండదు. మనసు ఉల్లాసంగా ఉండి సులువుగా చదువుకునే అలవాటు ఏర్పడుతుంది.



తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులు

స్టడీ స్కిల్స్:

పరీక్షల్లో విజయం సాధించేందుకు స్టడీ స్కిల్స్ ముఖ్యం. చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి. పుస్తకాలన్నీ చిందరవందరగా పెట్టుకోకూడదు. గంటసేపు చదివితే 15 నిమిషాల పాటు రెస్ట్ తీసుకోవాలి. అంతేకాదు గ్రూప్ స్టడీ వల్ల అనేక విషయాలు తెలుసుకోవచ్చు.



చదువుకుంటున్న విద్యార్థులు

పునశ్చరణ:

రోజు తరగతి గదిలో చెప్పిందేమిటో ఇంటికి వచ్చి చూసుకోవాలి. వారానికోసారి రివిజన్ చేసుకోవాలి. అర్ధరాత్రి దాటే వరకు చదవడం కంటే తెల్లవారుజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు చదివితే మంచిది. ఆ సమయంలో మనస్సు ప్రశాంతంగా ఉండి.. చదివిన విషయాలు గుర్తుండిపోతాయి.

మంచి నిద్ర:

విద్యార్థులకు పరీక్షల సమయంలో నిద్ర చాలా అవసరం. రోజుకు 6 గంటలు తగ్గకుండా నిద్రపోవాలి. మంచి నిద్రతో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు మెదడు చురుగ్గా పనిచేస్తుంది. నిద్ర రాకుంటే టీ, కాఫీ తాగడం మంచి పద్ధతి కాదు. అలా అని రాత్రి 11 గంటల తర్వాత చదవడం కూడా మంచిది కాదు. ఇలా చేస్తే ఆరోగ్య సమస్యలతో పాటు చదివింది గుర్తుండదు.

నిపుణులతో చర్చలు:

స్నేహితులతో కొన్ని విషయాలు, అర్థం కాని పాఠ్యాంశాలు చర్చించుకోవాలి. అలా చేయడం ద్వారా ఇతరుల నుంచి విషయాలు తెలుసుకోవడంతో పాటు వారికి వివరించవచ్చు. సందేహాలు నివృతి అవుతాయి. పాత మోడల్ పేపర్లు చదవడం ఉత్తమం.

ప్రశాంతత:

విద్యార్థులు రిలాక్స్ కోసం వ్యాయామం, మెడిటేషన్, యోగా చేస్తే మంచిది. ఇంట్లో వారితో, స్నేహితులతో సంతోషంగా మాట్లాడుతూ.. టీవీ చూడడం, పేపర్లు చదవడం కోసం కొద్దిపాటి సమయాన్ని కేటాయించాలి. వీటితో మానసిక ప్రశాంతత పెరుగుతుంది. ఫేస్‌బుక్, ఇంటర్నెట్‌కు కొద్ది రోజులు స్వస్తి పలకడం అన్నింటికంటే ఉత్తమం.

మంచి ఆహారం:

పిల్లలకు అందించే ఆహారం విషయంలో తల్లిదండ్రులు జాగ్రతలు పాటించారు. పరీక్షల సమయంలో ఇది చాలా ముఖ్యం. పిల్లలను ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉంచాలి. పిజాలు, బర్గలు తినిపించకూడదు. వీటి వల్ల అనారోగ్యంతో పాటు పరీక్ష సమయంలో నీరసించిపోతారు. తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఎక్కువగా అందించాలి. పండ్లు, పాలు తీసుకోవడం ఉత్తమం.

పౌష్టికాహారం తప్పనిసరి



విద్యార్థులు సమయపాలనతో పాటు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి. పౌష్టికాహారంలో పాలు, గుడ్లు, ఆకుకూరలు ఎక్కువగా ఉండేలా చూడాలి. అధిక నిద్ర మంచిది కాదు. టైం టేబుల్ ప్రకారం పనులు చేసుకోవాలి. పరీక్షలంటే ఆందోళన ఉండకూడదు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రోత్సహించాలి.

– డాక్టర్ ఇర్షద్, టేక్మాల్

చీపురే ఆధారం

- కొయ్యల కోసం అడవుల్లో సంచారం
- 'ఉపాధి' పనులు లేక గ్రామస్తుల అవస్థలు
- డివిజన్‌లో 500 కుటుంబాలకు ఇదే జీవనాధారం

కల్హేర్ (నారాయణఖేడ్): చీపుర్ల తయారీనే వారికి జీవనాధారం. తెల్లవారింది మొదలు అడవులు, గుట్టల్లోకి కాలినడక వెళ్తూ చీపురు కొయ్యలు కోసుకొచ్చి.. చీపుర్లు తయారుచేస్తుంటారు. నారాయణఖేడ్ డివిజన్‌లోని కల్హేర్, సిర్గాపూర్, నారాయణఖేడ్, మనూరు, కంగ్టి మండలాల్లో పనులు దొరకక చాలామంది వీటినే ఆధారంగా చేసుకున్నారు. సంజీవన్‌రావుపేట, హన్మంత్‌రావుపేట, కల్హేర్, బాచేపట్టి, మాసాన్‌పల్లి, నాగధర్, సిర్గాపూర్, కడ్పల్ తదితర గ్రామాల్లో కూలీలు చీపురు కట్టలు తయారుచేస్తూ ఉపాధి పొందుతున్నారు. వీరిలో చాలామంది నాగధర్, కృష్ణపూర్, కడ్పల్ తదితర అటవీప్రాంతాలకు వెళ్లి చీపురు కొయ్యాలు తీసుకొస్తుంటారు. ఇలా దాదాపు 500 మంది కూలీలు ఈ పనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే, శ్రమకు తగ్గ డబ్బులు రావడం లేదని.. ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

బాచేపల్లిలో 25 కుటుంబాలు

మండలంలోని బాచేపల్లిలో దాదాపు 25 కుటుంబాలు చీపురు కట్టలు తయారు చేసే వృత్తిని కొనసాగిస్తున్నాయి. గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో ఎక్కడ చూసినా మహిళలు ఇళ్ల ముందు చీపురు కట్టలు తయారు చేస్తుంటారు. ముందుగా కొయ్యాలు తీసుకొచ్చి ఇళ్ల ముందు ఎండబెడుతుంటారు. ఆపై తయారుచేసి.. నారాయణఖేడ్ తదితర ప్రాంతాల్లో జరిగే వారంతపు సంతలో విక్రయిస్తుంటారు. సంతలు లేని రోజు ఉరురా తిరుగుతూ అమ్ముకుంటారు. రూ.10కి ఒక కట్ట విక్రయిస్తుండటంతో శ్రమకు తగ్గ ఫలితం లేదని వారంతా ఆవేదన చెందుతున్నారు. కొయ్యాలు తెచ్చేందుకు అడవులకు వెళ్తుండటంతో పందులు తమపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. పాములు, తేళ్లు, ఇతర విష పురుగులు భయం కూడా ఉంటుందని.. అయినా తప్పని పరిస్థితుల్లో అడవులకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు.



బాచేపల్లిలో చీపురు కట్టలు తయారు చేస్తున్న కూలీలు



చీపురు కట్టలు



ఇళ్ల ముందు ఎండబెట్టిన కొయ్యలు

అడవి పందులతో భయం



చీపురు కొయ్యల కోసం అడవులకు వెళ్తే ఒక్కోసారి పందులు తరుముతుంటాయి. వాటికి చిక్కితే ఇక అంతే. భయంగా ఉన్నా ఉన్న ఊళ్లో పనులు లేక ఈ వ్యాపారం చేయాల్సి వస్తోంది. అమ్మకాలతో కనీసం కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. సర్కార్ నుంచి మాకు సాయం అందితే బాగుంటుంది. – పోచయ్య, బాచేపల్లి

గట్టుకు పోతాం



చీపురు కట్టలు చేసేందుకు కొయ్యలు దగ్గర దొరకవు. చాలా దూరం గట్టు మీద తిరుగుతాం. చీపురు కొయ్యలు చేతికి గుచ్చుకుంటాయి. పనులు ఉంటే అడవిలో ఎందుకు తిరుగుతాం. ఉపాధి హామీ పనులు బంద్ ఉన్నాయి. మాలాంటోళ్లను సర్కారోళ్లు పట్టించుకుంటలేరు. – సాయమ్మ, బాచేపల్లి

ఊరూరా తిరుగుతాం




ఊరూరా తిరిగి చీపురు కట్టలు అమ్ముతుంటాం. రూ.10కి ఒక కట్ట అమ్మడం వల్ల లాభం ఉండటం లేదు. సరైన సంపాదన లేక కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారింది. ప్రతి మంగళవారం నారాయణఖేడ్ సంతలో చీపుర్లు అమ్మేందుకు పోతాం. ఉపాధి హామీ పనులు కలిపిస్తే బాగుంటది. – లక్ష్మి, బాచేపల్లి



చీపురు కొయ్యలు తెస్తున్న కూలీ

పత్తి పంట పరిశీలన



ముప్పారంలో పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అల్లాదుర్గం(మెదక్): 'కొంప ముంచిన నకిలీ విత్తనాలు' అనే శీర్షికతో శుక్రవారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితం కావడంతో వ్యవసాయాధికారులు స్పందించారు. ముప్పారం గ్రామంలో రైతులు నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయిన విషయం 'సాక్షి' ద్వారా వెలుగులోకి రావడంతో అల్లాదుర్గం వ్యవసాయాధికారి నాగమణి ముప్పారంలో పంటలు పరిశీలించారు. విత్తనాలు, మందులు ఎక్కడ కొనుగోలు చేశారో రైతులను అడిగి తెలుసుకున్నారు. పత్తి కాయలు కాసినా పూత రాలేదని ఏఓ నాగమణి తెలిపారు. పూర్తి వివరాలు సేకరించి జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామని చెప్పారు. నకిలీ విత్తనాలుగా తేలితే సంబంధిత వ్యాపారులపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

వ్యవసాయ క్షేత్రం పరిశీలన



చేనును పరిశీలిస్తున్న శ్రీలత

రామాయంపేట(మెదక్): 'కొంప ముంచిన విత్తనాలు' శీర్షికన శుక్రవారం 'సాక్షి'లో వచ్చిన వార్తకు వ్యవసాయ అధికారులు స్పందించారు. ఈమేరకు నిజాంపేట మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత శుక్రవారం చల్మెడ గ్రామంలో బాధిత రైతు బురాని నారాగౌడ్‌కు చెందిన మొలకెత్తని వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని విస్తరణ అధికారి శ్రీలత స్పష్టం చేశారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

శివ్వంపేట(నర్సాపూర్): విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం శివ్వంపేట మండలంలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చినా నేటికీ నెరవేరలేదన్నారు. వేతనం నుంచి కాకుండా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులు స్వామి, నర్సింలు, రాజు తదితరులున్నారు.

ప్రజల గుండెల్లో 'మహానేత' పథకాలు

- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటి తరలింపు అన్యాయం
- సంగారెడ్డి, మెదక్ జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సంజీవరావు



పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పుతున్న శ్రీధర్‌రెడ్డి, సంజీవరావు

జోగిపేట(అందోల్): ప్రజల గుండెల్లో మహానేత వైఎస్ఆర్ ప్రారంభించిన పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని సంగారెడ్డి, మెదక్ జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, బి.సంజీవరావు అన్నారు. శుక్రవారం 60 మంది యువకులు వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం తాము కూడా పోరాడామని, తమ పార్టీని ఎవరు విమర్శించిన సహించబోమన్నారు. కార్యకర్తల కోసం అర్ధరాత్రి కూడా అందుబాటులో ఉంటామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆయన కుటుంబం మాత్రమే లాభపడుతోందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో అందోలు నియోజకవర్గంలో స్థానిక నినాదంతో సీటు దక్కించుకునే అవకాశాలున్నాయని చెప్పారు. మాసాయిపేట ఘటనలో అందరికన్నా ముందు బాధితులను పరామర్శించింది తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని గుర్తుచేశారు.

స్థానికేతరుల వల్లే వెనుకంజ

అందోలు నియోజకవర్గంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నందునే అభివృద్ధిలో వెనుకంజలో ఉందని సంజీవరావు అన్నారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి డిపో ఏర్పాటు చేయాల్సి ఉన్నా విస్మరించారన్నారు. ఎలాంటి జీఓ లేకున్నా 15 టీఎంసీల నీటిని శ్రీరాంసాగర్‌కు తరలించుకుపోయారని చెప్పారు. అందోలు, పుల్కల్ మండలాలకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అనంతరం పటాన్‌చెరువు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్, రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులున్నా నాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంరెడ్డి, పరిపూర్ణ, ప్రవీణ్‌కుమార్, సంగన్న, అందోలు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జి.శంకర్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి పవన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 60 మంది

జోగిపేట పట్టణానికి చెందిన ఎ.రాకేష్, జి.వినోద్, ఎ.దయాకర్, జి.శ్రీశైలంతో పాటు 60 మంది యువకులు నియోజకవర్గ ఇన్‌చార్జి బి.సంజీవరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువకులను రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, మండల శాఖ అధ్యక్షుడు శంకర్ అభినందించారు.

మూగజీవాలకు టీకాలు తప్పనిసరి

- జిల్లా పశువైద్యాధికారి అశోక్‌కుమార్
- కాద్లూర్‌లో నట్టల నివారణ మందుల పంపిణీ



పశువుకు టీకా ఇస్తున్న జిల్లా పశువైద్యాధికారి

టేక్మాల్(మెదక్): పశువులను కాపాడుకోవాలంటే తప్పనిసరిగా నట్టల నివారణ టీకాలు ఇవ్వాలని జిల్లా పశువైద్యాధికారి అశోక్‌కుమార్ తెలిపారు. నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టేక్మాల్ మండలంలోని కాద్లూర్ గ్రామంలో కొనసాగుతున్న శిబిరానికి ఆయన హాజరై పశువులకు టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నట్టల వ్యాధి వస్తే పాల దిగుబడి తగ్గడంతో పాటు పశువుల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. డిసెంబర్ 29వ తేద నుంచి జనవరి 30 వరకు జిల్లాలో 33 బృందాలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 2.29 లక్షల టార్గెట్ ఉండగా 46 శాతం పూర్తయినట్లు తెలిపారు. జిల్లాలో 10,142 గొర్రెల యూనిట్ల టార్గెట్ ఉండగా.. 4,803 యూనిట్లు అందించామని చెప్పారు. మిగితా గొర్రెల యూనిట్లను మార్చి చివరిలోపు అందజేస్తామన్నారు. గొర్రెల యూనిట్లలో ఇప్పటి వరకు 15 వేల పిల్లల ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. 1,904 గొర్రెలు చనిపోయినట్లు గుర్తించామని.. బాధితులకు ఇన్సురెన్సు ద్వారా మళ్లీ గొర్రెలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టేక్మాల్ పశువైద్యాధికారి బెంజిమన్, జూనియర్ పశువైద్యాధికారులు హన్మంతు, సతీష్, సిబ్బంది శ్రీనివాస్, కృష్ణ తదితరులున్నారు.

'ధర్మదీక్ష'ను అడ్డుకునేందుకు కుట్రలు



మాట్లాడుతున్న యాదవరెడ్డి, నవీన్ రత్నాకర్

రామాయంపేట(మెదక్): పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న అయుత ధర్మ దీక్షను అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయని కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ అసోసియేట్ అధ్యక్షుడు బోరెడ్డి యాదవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నవీన్ రత్నాకర్ సందేహం వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ.. మొదట్లో ప్రభుత్వం సమావేశానికి అనుమతి ఇవ్వగా, గురువారం సాయంత్రం పోలీసు ఉన్నతాధికారులు ఏకపక్షంగా రద్దు చేశారని ఆరోపించారు. రాత్రికి రాత్రే గజ్వేల్ చేరుకున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కోర్టున ఆశ్రయించగా.. సభ నిర్వహణకు ఆదేశాలు వచ్చాయన్నారు. ఈనేపథ్యంలో ధర్మదీక్షకు అడ్డంకులు కల్పిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

గొల్లకురుమల సంక్షేమానికి చర్యలు

ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్



సమావేశంలో మాట్లాడుతున్న బాపు మల్‌శెట్టి

పెద్దశంకరంపేట(మెదక్): గొల్లకుర్మల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ బాలు మల్‌శెట్టి అన్నారు. శుక్రవారం పేటలోని ఎల్లమ్మ దేవాలయంలో మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 19,150 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశామని గుర్తుచేశారు. గొల్లకుర్మల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కులస్థులంతా రుణపడి ఉన్నారన్నారు. గొల్లకురుమలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షల బీమా వస్తుందని తెలిపారు. అయితే, కొందరు ప్రభుత్వం అందించిన గొర్రెలను అమ్ముకుంటున్నారని, వీటి విక్రయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గీత పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ విగ్రాం రామాగౌడ్, మెదక్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కోర మల్లయ్య, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు గోరుగంటి గంగారం, ఖేడ్ అధ్యక్షుడు ప్రకాష్, బాధ్యులు మల్లికార్జున్, శేఖర్ తదితరులున్నారు.

దయనీయ స్థితిలో రైతన్నలు

టీజేఏసీ జిల్లా చైర్మన్ యాదగిరి



కొర్విపల్లిలో రైతులతో మాట్లాడుతున్న నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని టీజేఏసీ జిల్లా చైర్మన్ సడిమెల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలంలోని రుద్రారం, భాగీర్తిపల్లి, కొర్విపల్లి గ్రామాల్లో జేఏసీ సభ్యులు రైతుల సమస్యలపై ఆరా తీశారు. వర్షకాలం పంట దిగుబడి రాక నష్టపోయామని, యాసంగికి అవసరమైన నీరు లేని పరిస్థితి వచ్చిందని రైతులు ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేశారు. అంతేకాకుండా గతంలో బ్యాంకులో చేసిన అప్పునకు రుణమాఫీ వడ్డీ చెల్లించకపోవడంతో తిరిగి అప్పులు పుట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరి వెంట టీజేఏసీ జిల్లా నాయకులు దూడ యాదేశ్వర్, శ్రీమాన్‌రెడ్డి, భిక్షపతి, నర్సింలు ఉన్నారు.

అవగాహన కరువు

- 'బీమా యోజన'పై మహిళల ఆందోళన
- పథకానికి బ్యాంకు ఖాతా లింక్‌తో అవస్థలు
- స్వశక్తి సంఘాల మహిళలకు అందని సమాచారం


స్వశక్తి మహిళల సమావేశం(ఫైల్)

అక్కన్నపేట(హుస్నాబాద్): ఆమ్‌ఆద్మీ బీమా యోజన పథకాన్ని మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఫలితంగా ఈ పథకంలో భాగస్వాములైన మహిళలకు, వారి కుటుంబాలకు భద్రత కరువైంది. ఇదిలాఉండగా, నూతనంగా ప్రవేశపెట్టిన అటల్‌బీమా యోజన పథకానికి దీనికి తేడా ఉండటంతో స్వశక్తి సంఘాల్లోని మహిళలు ఆందోళన చెందుతున్నారు.

'పాలసీ' ముఖ్య ఉద్దేశం

ఈ పాలసీలో భాగంగా స్వశక్తి సంఘంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహిళలు రూ.12 చెల్లిస్తే సరిపోయేది. కుటుంబంలో భర్త లేక భార్య మరణిస్తే ఆర్థిక సహాయం అందేది. సాధారణ మరణం పొందితే రూ.30 వేలు, ప్రమాదశాస్తు మరణిస్తే రూ.75 వేలు అందేవి. బ్యాంకు ఖాతాలతో సంబంధం లేకుండా పథకం వర్తించేది. కానీ, నూతనంగా వచ్చిన పాలసీకి తప్పనిసరిగా బ్యాంకు ఖాతా తీయాల్సిందే.

కొత్తగా అటల్‌జీ బీమాయోజన ఆమ్‌ఆద్మీ బీమా స్థానంలో కేంద్ర ప్రభుత్వం అటల్‌జీ బీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్క స్వశక్తి సంఘాల్లోని మహిళలకే కాకుండా ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపజేస్తూ నిబంధనలు జారీ చేశారు. బ్యాంకుల్లో ఖాతాలుండి ఏడాదికి రూ.12 చెల్లించిన వారికి ఇది వర్తిస్తుంది.

ప్రమాదవశాస్తు మృతి చెందినా, అనారోగ్యంతో మృతి చెందినా.. బాధిత కుటుంబానికి రూ.2 లక్షలు అందిస్తారు. ఇప్పుడు ఈ పథకం కింద తప్పనిసరిగా బ్యాంకులో ఖాతాదారుడై ఉండాలి. లేనివారికి ఇది వర్తించదు. అయితే, ఖాతాలున్న వారందరికీ ఈ పథకం ముఖ్య ఉద్దేశం తెలియదు. కాబట్టి పథకంపై ఐకేపీ సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది.

పత్తాలేని 'అభయహస్తం'

నాలుగేళ్లుగా అభయహస్తం పెన్షన్ స్కింకు రెన్యువల్ కరువైంది. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.365 చెల్లించిన మహిళలకు సాధారణ, ప్రమాద బీమా పథకం వర్తిస్తుంది. ప్రసుత్తం నాలుగేళ్ల క్రితం చెల్లించినవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. కాగా, ఏడాదిగా అభయహస్తం పెన్షన్లు రావడంలేదు. దీంతో వీటిపై ఆధారపడి, 60 ఏళ్లు నిండిన మహిళలు అవస్థలు పడుతున్నా రు.

రూ.1000కి పెంచాలి

ప్రభుత్వం ఆసరా పథకం కింద వృద్ధులకు రూ.1000 ఇస్తున్నట్టుగానే స్వశక్తి సంఘాల్లోని 60 ఏళ్లు దాటిన మహిళలకు కూడా రూ.1000 ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఇచ్చే రూ.500 చాలడం లేదని, పెంచాలని వారంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అవగాహన కరువు

మండలంలోని పలు గ్రామాలకు చెందిన స్వశక్తి మహిళలకు సమీపంలోని బ్యాంకుల్లో ఖాతాలు లేవు. బ్యాంకుల్లో ఖాతాలున్న మహిళలకు అటల్‌జీ బీమా యోజన పథకం ఉందని, దాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. వీరందరికీ గ్రామాల్లోని ఐకేపీ సీఏలు, గ్రామైక్య సంఘాల మహిళలు సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరు ఖాతా తీసి ఇన్సూరెన్స్‌ను అనుసంధానం చేసుకోవాలని చెప్పాల్సిన బాధ్యత ఉంది. దాదాపు 10 వేల మంది స్వశక్తి సంఘాల మహిళలుండగా.. కనీసం 2 వేల మందికి కూడా బీమా పథకం అనుసంధానం లేకపోవడం గమనార్హం.

అవగాహన కల్పిస్తాం



గతంలో ఉన్న ఆమ్‌అద్మీ బీమా యోజన పథకం రద్దు చేశాక.. కేంద్ర ప్రభుత్వం అటల్‌జీ బీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే చాలామందికి అవగాహన కల్పించాం. మరోసారి వీఓ సంఘాల సమావేశాల్లో సీఏలతో లేక వీఓ సంఘాల అధ్యక్షులతో అవగాహన కల్పిస్తాం.

– శ్రీనివాస్, ఏపీఎం, అక్కన్నపేట

జిల్లా బీజేపీ కార్యాలయం ముట్టడి


బీజేపీ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి.. ఇంతవరకు బిల్లు ప్రవేశపెట్టకపోవడాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడించారు. శుక్రవారం సిద్దిపేటలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకొని పెద్ద ఎత్తున నిరసనలు, నినాదలు చేశారు. అనంతరం వర్గీకరణపై వినతిపత్రం జిల్లా కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి రాక ముందు బీజేపీ నేతలు చేసిన వాగ్దానాలు నేరవేర్చలేదన్నారు. ఇప్పకైనా కేంద్ర ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాబు, యాదయ్య, బాల్‌నర్సయ్య, కృష్ణ, భాస్కర్, అశోక్, లక్ష్మణ్, మల్లేశం, ప్రసాద్ ఉన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.2.10 లక్షలు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

దుబ్బాకటౌన్: దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని శ్రీరేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయ హుండీని శుక్రవారం లెక్కించగా రూ.2,10,479 వచ్చిందని ఆలయ చైర్మన్ బండారి రామచంద్రం యాదవ్ తెలిపారు. ఆలయానికి సంబంధించిన 3 నెలల కానుకలను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివరాజ్, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో లెక్కించారు. ఇదిలా ఉండగా, రామచంద్రం మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు కోల వెంకటస్వామి గౌడ్, పూజారులు చెరుకూరి మల్లేశం, పరశురాములు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువు

టీమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రంలో దళితులు, సామాజిక శక్తులకు రక్షణ కరువైందని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐఖ్య వేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు బి.ప్రసాద్ విమర్శించారు. శుక్రవారం చేర్యాలలో ఒగ్గు రాజు అధ్యక్షతన మండల స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన మూడున్నరేళ్లలో ప్రజలకు రక్షణలేకుండా పోయిందన్నారు. రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, హత్యలు నిత్యకృత్యమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులను అరికట్టాల్సిన ప్రభుత్వం నిందుతులకు వత్తాసు పలకడం సరికాదన్నారు. సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు ఆముదాల మల్లారెడ్డి, దాసరి కళావతి, నవజీవన్, గుంటిపల్లి నర్సింహులు, కొమురయ్య, బండ్ల సూర్యం, వెంకన్న, వెంకటయ్య, బడే మియా, సలీం, ప్రభాకర్, కనకయ్య, శ్రీనివాస్, వెంకట్‌మావో, శశిధర్, ఎల్లయ్య, నాగరాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రవాణా శాఖ అధికారులు


మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న అధికారులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావును సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిలో జిల్లా రవాణా శాఖ అధికారి రమేశ్వర్‌రెడ్డి, రమేశ్ సింగ్, జోసఫ్ తదితరులున్నారు.

బహిరంగ సభ కరపత్రాలు ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

మిరుదొడ్డి(దుబ్బాక): ఎస్‌ఎస్టీ రిజర్వేషన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే గొల్లకురుమల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గొల్లకురుముల నవనిర్మాణ సమితి(జీకేఎన్‌ఎస్) సభ్యులు శుక్రవారం మిరుదొడ్డిలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొల్లకురుమ నవనిర్మాణ సమితి రాష్ట్ర నాయకులు దాసరి నాగేష్‌యాదవ్, సిద్ధాల సత్తయ్య, మొగుళ్ల మల్లేశం, గొల్ల రాములు, కాస ప్రకాష్, రాములు, స్వామి, గోపాల్ తదితరులున్నారు.

అవసరమైతే కోర్టుకు వెళ్తాం

- ఎట్టి పరిస్థితుల్లో స్కూల్ ఫీజులు పెంచుతాం
- లేదంటే పాఠశాలలు మూసివేస్తాం
- ట్రెస్మా రాష్ట్ర ప్రధానకార్యదర్శి శేఖర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న శేఖరరావు


సిద్దిపేటఎడ్యుకేషన్: ఎట్టి పరిస్థితుల్లో రానున్న విద్యా సంవత్సరంలో ఫీజులు పెంచుతామని, అవసరమైతే కోర్టుకు వెళ్తామని, లేదంటే పాఠశాలలు మూసివేసి ధర్నాలు చేస్తామని తెలంగాణ స్టేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రెస్మా)రాష్ట్ర ప్రధానకార్యదర్శి యాదగిరి శేఖరరావు స్పష్టంచేశారు. తిరుపతిరావు కమిటీ సూచనలపై నిర్ణయం తీసుకోలేదని, వచ్చే విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు పెంచకుండా పాత పద్ధతినే కొనసాగించాలని ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం మండిపడుతోంది. ఈమేదరకు సిద్దిపేట అంబిటస్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శేఖరరావు మాట్లాడుతూ.. కమిటీ ఎలాంటి విధివిధానాలు లేకుండా 10 శాతం ఫీజులు పెంచుకోమనడం సరికాదన్నారు. 20 శాతం ఫీజులను పెంచితేనే పాఠశాలల నిర్వహణ కొనసాగుతుందన్నారు. తిరుపతిరావు, డీఎఫ్ఆర్సీ కమిటీల సిఫార్సులు గ్రామీణ ప్రాంత ప్రైవేట్ పాఠశాలలకు అవసరం లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 4 వేల ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల పాఠశాలల్లో 32 లక్షల మందికి 3 లక్షల మంది బోధన, బోధనేతర సిబ్బందితో నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు చెప్పారు. విలేకరుల సమావేశంలో ట్రెస్మా ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి సోమేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుభాష్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, రాజేందర్‌రెడ్డి, నాయకులు సికిందర్, రావూస్ ప్రసాద్, సరేందర్ పాల్గొన్నారు.

వెండితెర



సిద్దిపేటలో..
హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.
ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00
2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.
ఎంసీఏ
సీతారామాంజనేయ

కళతప్పిన కార్యాలయం



చేర్యాల(సిద్దిపేట): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పోస్ట్ ఖాళీగా ఉండటం, సూపరింటెండెంట్ అనారోగ్య కారణాలతో సెలవు పెట్టడం, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టులు సకాలంలో కార్యాలయానికి రాకపోవడంతో చేర్యాల మండల పరిషత్ కార్యాలయం వెల వెల బోతున్న దృశ్యం.

రోడ్డు విస్తరణకు సహకరించండి

సిద్దిపేటజోన్: స్థానిక 22వ వార్డులోని నీలకంఠేశ్వర దేవాలయానికి వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడంతో రోడ్డు విస్తరణకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు సూచించారు. శుక్రవారం కౌన్సిలర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు విస్తరణ గూర్చి వివరించి మార్కింగ్ చేశారు. ఈ కార్యాక్రమంలో మంత్రి ఓఎస్డీ బాల్‌రాజు, డీఈ లక్ష్మణ్, టీపీబీఓ రఘునాథ్, ఎఈ రంజీత్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు అభినందన

సిద్దిపేటజోన్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా నియామకమైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శుక్రవారం సిద్దిపేట ఆరవ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో దళిత నాయకులు కలిసి అబినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాస్, గ్యాదరి భూమలింగం, రాగుల చంద్రంలు ఉన్నారు. అదేవిధంగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ కూడ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసి అభినందించారు.

సావిత్రీబాయిపూలేను ఆదర్శంగా తీసుకుందాం

సిద్దిపేట ఎడ్యుకేషన్: జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ మోతుకూరి సంయుక్త అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో టీఎస్ యూటీఎఫ్ అధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మట్లాడారు. అనంతరం కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సుజాత మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, కార్యదర్శి యాదగిరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి, నాయకులు కృష్ణ, నగేష్, విఘ్నేశ్వర్‌రెడ్డి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: మండల పరిధిలో పుల్లూరు గ్రామంలో స్వేరోస్ సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిదిగా డీఆర్‌డీఓ పీడీ ఎగొండ స్వామిగౌడ్ హాజరై మాట్లాడుతూ ఆమె జీవితంలో ఎదుర్కోన్న ఎన్నో అనుభవాలను ఇతరులు ఎవరు అనుభవించకుండా నిరంతరం పోరాడిన మహాయోధురాలన్నారు. అనంతరం స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ పాఠశాలలోని విద్యార్థులకు సావిత్రిబాయి సేవలను గూర్చి వివరించారు. అదేవిధంగా గ్రామ ఎంపీటీసీ సంతోషిని, పాఠశాల ఉపాధ్యాయురాలు స్వరూపరాణి, సుజాత, ఏఎన్ఎమ్ సునిత. అంగన్వాడీ టీచర్ పద్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజన ఆంజనేయులు, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్, ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, రాజెల్లయ్య్య, విద్యాకమిటీ చైర్మన్ కవిత పాల్గొన్నారు.



మహిళా టీచర్లను సన్మానిస్తున్న

Zone Guide

మహాసభలు విజయవంతం చేయాలి

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఎస్ఎఫ్ఐ ద్వితీయ మహాసభలు శని, ఆదివారాల్లో సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి తాటికొండరవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దాసరి ప్రశాంత్, నాయకులు మధు, ఆకాశ్, రమేష్, భరత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులకు తరలిరావాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): శని, ఆదివారాల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ శిక్షణా తరగతులకు మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాలగ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన చిన్నకోడూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు శివరాజ్, రాజేందర్, పర్శరాములు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

చేర్యాల(సిద్దిపేట): జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు క్రీడోత్సవాలు నిర్వహించారు. క్రీడోత్సవాలను ప్రారంభించిన అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బూరుగు సురేష్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ సంజీవులు, నవీన్, శివ, చింటూ, హరీశ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కృషి

సిద్దిపేటఅర్బన్: ప్రభుత్వం రైతాంగానికి అందిస్తున్న 24గంటల విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయమని సిద్దిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వంపని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిష్టగౌడ్, చంద్రం పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంజయ్య
అంశం: పశు వైద్యం
జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట):

సాక్షి: ఈ సీజన్‌లో పశువులకు సోకే వ్యాధులు ఏమిటి ?
అధికారి: ముఖ్యంగా శీతకాలంలొ పశువులకు గాలికుంటు వ్యాధి వస్తుంది. ఇది వైరస్ ద్వార సోకుతుంది. ఈ వ్యాధి ద్వారా పశువులు తీవ్ర అనారోగ్యనికి గురవుతాయి.
సాక్షి: జిల్లాలో ఎన్ని తెలుపు, నలుపు పశువులు ఉన్నాయి?
అధికారి: సిద్దిపేట జిల్లాలోని 22 మండలాల్లో గల 399 గ్రామాల్లో 1,28,960 తెలుపు, 1,33,159 నలుపు పశువులు ఉన్నాయి.
సాక్షి: గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారా?
అధికారి: డిసెంబర్ 29నుంచి జనవరి 13వరకు జిల్లాలో గల పశువులకు పశువైద్యుడి ద్వారా టీకాలు వెస్తున్నాం. ఇప్పటికీ దాదాపు 55,621 తెలుపు, 67,613 నలుపు పశువులకు టీకాలు వేశాం.
సాక్షి: ఈ టీకాలు ఉచితంగ వెస్తున్నారా?
అధికారి: ఈ టీకాలు ఉచితంగా వెస్తున్నాం, అందుకు ప్రతి పాడి రైతు తమ పశువులకు ఈ టీకాలు తప్పని సరిగా వెయించాలి. దీంతో పాడి పశువులను అరోగ్యంగా ఉంచవచ్చును.
సాక్షి: జిల్లాలో ఎంత మంది వైద్యాధికారులు ఈ టీకాల కార్యక్రమంలో పాల్గొంటున్నారు?
అధికారి: సిద్దిపేట జిల్లాలో 63 టీమ్‌ల ద్వారా అనగా ఒక్కో టీమ్‌లో 4 గురు చొప్పున వైద్యాధికారులు పాల్గొంటున్నారు.

కొమ్మూరి ఆర్థిక సహాయం

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వేచరేణి గ్రామ ఉపసర్పంచ్ తౌటె అశోక్ అప్పుల భాద భరించలేక ఇటీవల ఉరి వేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. ఆయన వెంట బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బూర్గు సురేష్‌గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశీధర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి రాందాసు, సర్పంచ్ జ్యోతివెంకటేష్, ఎంపీటీసీ కనకయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్యాలెండర్‌ను శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల భవన నిర్మాణ స్థలదాత స్వర్గీయ గుళ్లపల్లి తిరుమల యాదగిరిరావు కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.శ్రీధర్, అధ్యాపకులు ఎస్.శ్యాంసుందర్, బి.విద్యాసాగర్‌రావు, ఆర్.శ్రీనివాస్, జి.రవి, ఎల్.పర్షరాములు, స్వప్న, ఆదిలక్ష్మి, సుష్మిత, సంతోషి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' పనులు ప్రారంభం..

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం డబుల్ బెడ్రూం పనులు ప్రారంభించారు. గతంలో గ్రామానికి 13 ఇళ్లు మంజూరు కావడంతో వేగంగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గ్రామానికి మరో 7 డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు కావడంతో శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజు మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో 21వ రోజైన శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాజు స్వామి ద్రవిడ ప్రభంద ప్రవచణాలను పారయణం చేశారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

కొమురవెల్లి(సిద్దిపేట): భారత ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కుడికుడి మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, పచ్చిమడ్ల స్వామి, సిలివేరు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన పోతుగంటి

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతి భవన్‌లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి రాందాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో కలిసిన ఆయన చేర్యాల నియోజకవర్గ సమస్యను రాష్ట్రపతికి వివరించినట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నంగునూరు(సిద్దిపేట): నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు పేరిట తయారు చేసిన దీ లీడర్ క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు నార్మపురం రామ్మోహన్ మంత్రి హరీశ్‌రావు చేసిన అభివృద్ధి పనులను క్యాలెండర్ రూపంలో ఆవిష్కరించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదుసూధన్, నందు, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతినాయక్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం



బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

పరిచయం: రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నిక య్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.


4 మార్కుల ప్రశ్న

1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?

(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం)

జ: పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోనైనా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి. వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.
- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.



2 మార్కుల ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.

(సమాచార సేకరణ నైపుణ్యం)

జ: భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి. *(విషయావగాహన)*

జ: అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..

భారత సమాఖ్య వ్యవస్థ: 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.

అమెరికా సమాఖ్య వ్యవస్థ:
1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?

జ: **అధ్యక్ష తరహా వ్యవస్థ:** దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా

పార్లమెంటరీ తరహా వ్యవస్థ: పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడుచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
ఉదా: బ్రిటన్, ఇండియా

1 మార్కు ప్రశ్నలు

1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?

జ: రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేడ్కర్.

2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?

జ: రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?

జ: **ఏకీకృత విధానం:** దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.
సమాఖ్య విధానం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
ఉదా: అమెరికా, ఇండియా మొదలైనవి.

4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.

జ: **ఉమ్మడి జాబితా:** కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

జ: రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ
కళాశాల, నల్లగొండ





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. ‘కార్బోనరీ’ అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. ‘మెయిజీ’ అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. ‘పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి




పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తి చేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



గజ్వేల్‌కు లక్.. అర్బన్ పార్క్..

- రూ. 10కోట్లకుపైగా వ్యయం
- 292.5 ఎకరాల్లో వినూత్న తరహాలో నిర్మాణం
- పట్టణానికి కేసీఆర్ వరం
- పనులు ప్రారంభించిన అటవీశాఖ



రాశి వనం నమూనా...


అర్బన్ పార్కులో ప్రారంభమైన రాశి వనం పనులు

గజ్వేల్: పట్టణం కొత్తరూపును సంతరించుకోనుంది. ఇప్పటికే వందలాది కోట్లతో రింగు రోడ్డు, ఎడ్యుకేషన్‌హబ్, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, డబుల్ బెడ్‌రూమ్ మోడల్ కాలనీ, వంద పడకల ఆస్పత్రి, ఆడిటోరియం తదితర నిర్మాణాలు ఇక్కడ ఉన్నాయి. మౌలిక వసతుల కల్పతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని, ఆహ్లాదానికి కూడా పెద్దపీట వేయాలని కేసీఆర్ ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్లాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్న ప్రదేశం పక్కన హెర్బల్ పార్క్ నిర్మాణానికి ఆదేశాలివ్వగా.. ఆ పార్కు నిర్మాణం పూర్తయ్యింది. కానీ ఈ పార్కు విశాలంగా లేకపోవడంతో పట్టణ ప్రజల అవసరాలకు సరిపోదని భావించి 'అర్బన్ పార్కు' నిర్మాణానికి తాజాగా ఆదేశాలిచ్చారు. ఈ మేరకు అటవీశాఖ నగర పంచాయతీ పరిధిలోని సంగాపూర్ అటవీ ప్రాంతంలోని 292.5 ఎకరాల్లో ఇటీవలే పనులు ప్రారంభించింది.

ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తాం



గజ్వేల్‌లో నిర్మించబోతున్న అర్బన్ పార్కు వినూత్న తరహాలో సాగుతోంది. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. ఈ పార్కు ద్వారా పట్టణానికి కొత్త శోభ రావడమే కాకుండా గజ్వేల్ పట్టణవాసులకు ఆరోగ్యం, ఆహ్లాదం అందనుంది.

– వెంకటరామారావు, గజ్వేల్ అటవీశాఖ రేంజి అధికారి

వినూత్న తరహాలో పార్కు నిర్మాణం

పార్కు అంటే చెట్లు, గార్డెనింగే కాకుండా వైవిధ్యంగా ఉండాలని సీఎం సంకల్పించారు. మునుపెన్నడూ లేని విధంగా ఇక్కడ నిర్మించబోతున్న అర్బన్ పార్కులో రాశి వనం నిర్మిస్తున్నారు. ఇందులో 12 రాశులకు సంబంధించిన చెట్లను నాటి సంరక్షిస్తారు. ఒక్కో రాశికి సంబంధించిన చెట్టు ఒక్కో విభాగంలో దిశలకనుగుణంగా, రాశిఫలాల ఆధారంగా పెంచుతారు. ఆయా రాశులకు సంబంధించిన వ్యక్తులు ఆ చెట్ల వద్దకు వెళ్ళి ప్రదక్షిణలు చేసి, రాశుల ఆధారంంగా సాంప్రదాయ బద్ధంగా చేయాల్సిన కార్యక్రమాలను నిర్వహించుకునే అవకాశం కల్పిస్తారు. నక్షత్ర వనం పేరిట మరో ప్రత్యేక నిర్మాణం సైతం ఇక్కడ జరుగుతుంది. నక్షత్రం ఆధారంగా పూజించాల్సిన వృక్షాలను ఈ వనంలో అందుబాటులో ఉంచుతారు. ఈ చెట్ల వద్ద కూడా ప్రజలు తమ నక్షత్రం ఆధారంగా చేయాల్సిన కార్యక్రమాలను జరుపుకునే వీలుంది. వీటితో పాటు పెద్దల స్మారకార్థం మొక్కలు నాటి పరిరక్షించుకునే అవకాశాన్ని కల్పించనున్నారు.

యోగ, వ్యాయామానికి ప్రత్యేక సౌకర్యాలు

ఇక్కడ యోగ, వ్యాయామం చేసుకునే వసతులూ కల్పించనున్నారు. దీంతో పాటు నడకదారులు, సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తారు. వీటన్నింటికీ తోడుగా ధ్యానమందిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. పార్కును సందర్శించే వారి కోసం అల్పాహార కేంద్రాలు, బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు ఇతర సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ పార్కులో ప్రతి నిర్మాణం సహజత్వం ఉట్టిపడేలా కర్రలు, చెట్లను తలపించే విధంగా కాంక్రీటు నిర్మాణాలు చేపట్టారు. పార్కు ముందు భాగంలో మాత్రం ప్రహరీలో పాటు మిగతా వైపుల చైన్‌లింక్ ఫెన్సింగ్ సైతం ఏర్పాటు చేయనున్నారు.

ఆదర్శంగా నిలిచిన తొగుట మండలం


ఈతవనాలను పరిశీలిస్తున్న అధికారులు

తొగుట(దుబ్బాక): హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో తొగుట మండలం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర హరితహారం కన్వీనర్, డీఎఫ్‌వో సత్యనారాయణ అన్నారు. కాన్గల్ గ్రామ శివారులో హరితహారంలో భాగంగా నాటిన ఈతవనాలను రాష్ట్ర బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మూడేండ్ల కిందట చేపట్టిన హరితహారంలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడుతున్నారని ప్రశంసించారు. ఇక్కడ అధికారులు అమలు చేస్తున్న విధానాలను మిగతా జిల్లాలలో అమలు చేసేందుకు మార్గదర్శకాలను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు రాజేష్, శిరీష, తొగుట, సిద్దిపేట ఎంపీడీవోలు రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, హరితహారం మేనేజర్ సురేందర్, ఏపీవో కిషన్, ఈఏ శ్రీనివాస్, గౌడ సంఘం నాయకుడు నారాగౌడ్ పాల్గొన్నారు.

రామంచ విద్యార్థులకు పతకాల పంట


కైవసం చేసుకున్న పథకాలతో రామంచ విద్యార్థులు

చిన్నకోడూరు(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో రామంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, రజత పతకాలు సాధించారు. అండర్ 14 బాలికల విభాగంలో వైష్ణవి 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హైజంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచి 3 బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. వెన్నెల 400 మీటర్ల, 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచి 2 బంగారు పతకాలు గెలుచుకుంది. అండర్ 12 పురుషుల విభాగంలో హైజంప్‌తో రవి ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో పూజిత ప్రథమ స్థానం, స్ఫూర్తి ద్వితీయ స్థానం, 600 మీటర్లలో నందిని ద్వితీయ స్థానం, చరణ్ 60 మీటర్లలో ప్రథమ స్థానం, అభిలాష్ ద్వితీయ, అజయ్‌కు తృతీయ స్థానం సాధించి పతకాలు గెలుపొందారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం పద్మ, పీఈటీ ఉప్పలయ్యతో పాటు ఉపాధ్యాయులు, సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ విజయాదేవిలు అభినందించారు.

బాలవికాస సేవలు స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి
- సిద్దిపేటలో ఘనంగా మహిళల మహాసభ


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

సిద్దిపేటజోన్: బాల వికాస సంస్థ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాలవికాస ఆధ్వర్యంలో స్థానిక పత్తి మార్కెట్ యార్డులో ఘనంగా అనాథ పిల్లల సానుభూతి సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమిష్టిగా మహిళలు కృషి చేసినప్పుడే గ్రామాలన్నీ అభివృద్ధి దిశగా పయనిస్తాయన్నారు. కొన్నేండ్లుగా సామాజిక బాధ్యతతో బాలవికాస సంస్థ విస్తృతంగా సేవలను అందిస్తోందన్నారు. బాలవికాస వాటర్ ప్లాంట్‌లు గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు కేంద్రంగా మారుతున్నాయన్నారు. స్థానికంగా నిర్మించనున్న బాలవికాస సంస్థ కార్యాలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం బాలవికాస డైరెక్టర్ శౌరిరెడ్డి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో సేవాభావ కార్యక్రమాలు విస్తరిస్తున్నట్టు తెలిపారు.

దాతల చేయూత...

అనాథ పిల్లలకు చేయూతగా ఆర్యవైశ్యఫెడరేషన్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ రూ.10 వేలు, సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి రూ.5 వేలు, జెడ్పీవైస్ చైర్మన్ సారయ్య రూ.5 వేలు సహాయంగా అందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సురేష్, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నకి కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ ప్రత్యేక పూజలు

కొమురవెల్లి(సిద్దిపేట): శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో శ్రీమల్లికార్జునస్వామిని కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ ఆనంద్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు శాలువా కప్పి మల్లికార్జునస్వామి లడ్డు ప్రసాదాలు ఆయనకు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ ఆనంద్ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జునస్వామి తమకు ఇష్టదైవమని, స్వామిని ప్రతి ఏటా దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

'నేషనల్ రూర్బన్ మిషన్'తో గ్రామాలకు కొత్త శోభ

- మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 30కోట్లు
- ప్రతిపాదనలు రూపొందిస్తున్న మండల అధికారులు

గజ్వేల్‌రూరల్: 'నేషనల్ రూర్బన్ మిషన్'తో గ్రామాలకు కొత్త శోభ రానుంది. ఈ పథకంకు సిద్దిపేట జిల్లాలోని 9 మండలాల నుంచి గజ్వేల్ ఎంపికైంది. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ. 30కోట్ల నిధులు మండలాభివృద్ధికి రానున్నాయి. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నేషనల్ రూర్బన్ మిషన్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ నర్సింలుతో పాటు డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ ప్రభాకర్, మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, డీఏవో శ్రావణ్‌కుమార్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఓంప్రకాష్, ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ జరీనాబేగంలకు మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను మండల స్థాయి అధికారులు వివరించారు. మండలంలో జరుగుతున్న రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 30కోట్లు రానున్నట్టు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమయ్యే విద్య, వైద్యం, విద్యుత్, పారిశుధ్యం, వ్యవసాయం, అనుబంధ రంగాలు, స్త్రీశిశు సంక్షేమం, ఉపాధి రంగాలకు సంబంధించిన అంశాలతో పాటు వనరులు, ఆర్థిక రాబడి తదితర విషయాలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ యాదయ్య, డీఆర్‌డీఏ హెచ్‌ఆర్ మేనేజర్ సునీల్, ఎంఈవో సునీత, అహ్మదీపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి లింగారెడ్డి, వ్యవసాయాధికారి ప్రవీణ్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి–బెజ్జంకి క్రాసింగ్‌కు వెళ్లే దారిలో కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డు పైన పడ్డ సిమెంట్‌ను తొలగించక పోవడంతో గట్టిపడి రవాణాకు తీవ్ర అసౌకర్యంగా మారింది. రాత్రి వేళల్లో ప్రయాణించడం కష్టంగా ఉంది. అధికారులు స్పందించి వాటిని తొలిగేలా చూడాలి. **–రమేష్, బెజ్జంకి**

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని పరిష్కారానికి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9866553321

మట్టి రోడ్లతో ఇబ్బందులు

- సీసీరోడ్లు లేక కాలనీవాసుల అవస్థలు
- పలు కాలనీవాసుల ఆందోళన
- పట్టించుకోని అధికారులు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట పట్టణంలోని మిలాన్ గార్డెన్ ప్రక్కనగల చాలా కాలనీల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు పాదాచారులు, వాహనదారులు ప్రతినిత్యం ఈ మట్టి రోడ్లపై నుంచి వెలుతుంటారు. ఈ మట్టి రోడ్ల వల్ల దుమ్ము, ధూళి ఇళ్లలోకి చేరడంతో చిన్నపిల్లలు, వృద్దులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని మణికంఠకాలనీ, విద్యానగర్, ఎల్ఐసీ కాలనీలలో మట్టి రోడ్లతో కాల నీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్ల పైకి మురికినీరు చేరడంతో కాలనీవాసులకు అవస్థ తలు తప్పడంలేదు. దీంతో చెత్తచెదారం రోడ్లపై పడ డంతో పాటు మురుగునీరుతో రోగాలబారిన పడే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతు న్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైన కాలనీ పరిస్థితిపై అధికారులు స్పందించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

ఇబ్బందుల్లో ప్రజలు...

పట్టణంలోని మణికంఠకాలనీ, విద్యానగర్, ఎల్ఐసీ కాలనీలో ఏళ్ల తరబడి రోడ్లు సరిగా లేకపోవడంతో కాలనీ ప్రజలు అవస్థతలు ఎదుర్కొంటున్నారు. మట్టిరోడ్లు గుంతలమ యంగా మారడంతో చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు చేరడంతో రోడ్లు బురదమయం అవుతున్నాయి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరుతుంది. దీంతో దోమలు వ్యాప్తి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన చెందుతు న్నారు. మురుగు నీరు నిలవడం వల్ల సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు స్వైర విహారం చేస్తు న్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



మట్టి రోడ్లతో గుంతలమయంగా ఉన్న రోడ్డు

సీసీ రోడ్లు నిర్మించాలి......



మా కాలనీలో సీసీ రోడ్లు లేకపోవ డంతో మట్టిరోడ్డుపై ఉన్న దుమ్ము, ధూళి ఇళ్లలోకి చేరుతుంది. కొద్దిపాటి నీరు నిలిచిన రోడ్డంతా బురదమయం అవుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి. **– రంజిత్‌కుమార్, కాలనీవాసి**

అధికారులు పట్టించుకోవడం లేదు...



మణికంఠకాలనీ, ఎల్ఐసీ కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు లేక తీవ్ర అవస్థతలు పడుతున్నాం. ఈ విషయాన్ని పలు మార్లు అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదు. సంబంధిత అధి కారులు తమ కాలనీ బాధలను గుర్తించి ఆదుకోవాలి. **– మహేష్, సిద్దిపేట**

న్యూస్ బాక్స్

టీఆర్ఎస్ పాలనలో ప్రజలకు రక్షణ కరవు

సిద్దిపేటటౌన్: టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజానీకానికి రక్షణ కర వైందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరుపై, పోలీస్ రాజ్యంపై మండి పడ్డారు. అధికార పార్టీకి చెందిన నాయకులే ఇసుక మాఫియా చేస్తూ అమా యకుల ప్రాణాలు బలితీసుకుంటున్నారని ఆరోపించారు. ఇన్ని అరాచ కాలు రాష్ట్రంలో జరుగుతున్నా సీఎం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రని విమర్శించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి అత్తుజమాం, ఎన్ ఎస్‌యూఐ నాయకుడు దాసరి రాజు ఉన్నారు.

లబ్ధిదారులకు నగదు అందజేత

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన 16 మంది లబ్ధిదారులకు రూ.12వేల చొప్పున నగదును సర్పంచ్ అరుణ నగదు అందజేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డితో కలిసి నగదును అందజేసిన ఆమె అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గంగాధర్, నాయకులు పొన్న పరమేశ్వర్, అవుశర్ల కిషోర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నాలపై ఆరోపణలు తగవు

చేర్యాల(సిద్దిపేట): మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యపై జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని, పొన్నాలను విమర్శిస్తే జనగామ నియోజకవర్గ ప్రజలు ఊరుకోరని టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ ముస్త్యాల కిష్టయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వకులాభరణం నర్స య్యపంతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావే శంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు ఆది శ్రీనివాస్, ఎండీ.కీజర్, ముస్త్యాల యాదగిరి, కురపాటి మధుసూదన్, కాటం శ్రీనివాస్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మహిళా రైతుల క్షేత్ర సందర్శన

చిన్నకోడూరు(సిద్దిపేట): ఐఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ, నాబార్డుల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా మండల పరిధిలోని మెట్‌పల్లిలో మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం నంగునూరు మండ లం వెంకటాపూర్‌లో సాగవుతున్న కూరగాయల సాగుపై క్షేత్ర సందర్శన చేశారు. రైతులు పండిస్తున్న టమాట, బీర కాయ, కాకరకాయతో పాటు పందిరి విధానంతో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. పందిరి విధానంతో మంచి దిగుబడులు సాధిస్తున్నట్లు రైతులు వెల్లడించారు. అనంతరం ఉద్యానవన శాఖ అధికారి భాస్కర్‌రెడ్డి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రాజలింగం, కో ఆర్డినేటర్ బాలకృష్ణ, ఆదర్శ రైతు నర్సింహ్మారెడ్డితో పాటు మహిళా రైతులు పాల్గొన్నారు.



టమాట సాగును పరిశీలిస్తున్న మహిళా రైతులు

రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం

నంగునూరు(సిద్దిపేట): గొల్లకుర్మల రిజర్వేషన్ల కోసం అందరూ కలిసికట్టుగా పోరాటం చేయా లని కుర్మ సంఘం మండలాధ్యక్షుడు బెదురు తిరుపతి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం నంగునూ రులో వలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. సమావేశంలో నాయకులు యాదమల్లు, ఉపాధ్యక్షుడు దేవయ్య, అచ్చిన మల్లయ్య, జాప రాములు, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారునికి సముచిత స్థానం

చిన్నకోడూరు(సిద్దిపేట): తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ పదవి రావడం పట్ల ఆయన స్వగ్రామమైన గంగాపూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గంగాపూర్‌లో గ్రామ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ముత్యం రామాగౌడ్, గ్రామస్తులు పన్యాల లింగారెడ్డి, రాజయ్య, శంకరయ్య తదితరులు మాట్లాడారు.

మార్కెట్ యార్డుల పనితీరుపై అధ్యయనం

నంగునూరు(సిద్దిపేట): పొరుగు రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల పని తీరుపై అధ్యయనం చేస్తామని నంగునూరు ఏఎంసీ చైర్మన్ సంగు పురేందర్ అన్నారు. యార్డుల పనితీరును తెలుసుకునేందుకు శుక్రవారం సిద్దన్నపేట మార్కెట్‌యార్డు నుంచి 12 మంది డైరెక్టర్లు ఆంధ్రప్రదేశ్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పురేందర్ మాట్లాడారు.

గుర్రాలగొంది అభివృద్ధి భేష్

చిన్నకోడూరు(సిద్దిపే): మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామాన్ని శుక్రవారం తెలంగాణ జాగృతి ప్రతినిధులు సులిగే శ్రీనివాస్, వేణుగోపాల్‌లు సంద ర్శించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. శ్మశానవాటిక, ఇంటింటికీ నిర్మించు కున్న వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, హరితహారంలో నాటిన మొక్కలు పరిశీలించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఉచిత వైఫైలను పరిశీలించారు. సీసీ రోడ్లు, డిజిటల్ తరగతులు పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన అభివృ ద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ ఆంజనేయులును అభినందిం చారు. మంత్రి హరీశ్‌రావు, దాతలు రవీందర్‌రావుల సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేప ట్టామని వారికి వివరించారు.

లోకల్ వాయిస్

పర్మినెంట్ చేయాలి



నంగునూరు(సిద్దిపేట): 23 సంవత్స రాలుగా ఖాత ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్‌గా పని చేస్తున్నా. మమ్మల్ని పార్ట్‌టైం స్వీపర్లుగా గుర్తించిన ప్రభు త్వం అరకొర వేత నాలు చెల్లిస్తోంది. ఉద్యోగం పర్మినెంట్ అవు తుందని ఆశగా చూస్తున్నా కల సాకారం కాలేదు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా నా పార్ట్‌టైం స్వీపర్లను పర్మినెంట్ చేయాలి. **– కట్కూరి యాదగిరి, ఖాత**

మన సిద్దిపేట 12
సాక్షి సిద్దిపేట
శనివారం । జనవరి । 6 । 2018

వెండితెర



సిద్దిపేటలో..


హలో
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

ఎంసీఏ
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

2 కంట్రీస్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

ఎంసీఏ
సీతారామాంజనేయ

కళతప్పిన కార్యాలయం



చేర్యాల(సిద్దిపేట): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పోస్ట్ ఖాళీగా ఉండటం, సూపరింటెండెంట్ అనారోగ్య కారణాలతో సెలవు పెట్టడం, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టులు సకాలంలో కార్యాలయానికి రాకపోవడంతో చేర్యాల మండల పరిషత్ కార్యాలయం వెల వెల బోతున్న దృశ్యం.

Zone Guide

మహాసభలు విజయవంతం చేయాలి

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఎస్ఎఫ్ఐ ద్వితీయ మహాసభలు శని, ఆదివారాల్లో సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి తాటికొండరవి తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దాసరి ప్రశాంత్, నాయకులు మధు, ఆకాశ్, రమేష్, భరత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులకు తరలిరావాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): శని, ఆదివారాల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ శిక్షణా తరగతులకు మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాలగ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన చిన్నకోడూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు శివరాజ్, రాజేందర్, పర్శరాములు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించండి

సిద్దిపేటజోన్: స్థానిక 22వ వార్డులోని నీలకంఠేశ్వర దేవాలయానికి వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడంతో రోడ్డు విస్తరణకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు సూచించారు. శుక్రవారం కౌన్సిలర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు విస్తరణ గుర్చి వివరించి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్డీ బాల్‌రాజు, డీఈ లక్ష్మణ్, టీపీబీఓ రఘునాథ్, ఎఈ రంజిత్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు అభినందన

సిద్దిపేటజోన్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శుక్రవారం సిద్దిపేట ఆరవ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో దళిత నాయకులు కలిసి అబినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాస్, గ్యాదరి భూమలింగం, రాగుల చంద్రంలు ఉన్నారు. అదేవిధంగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ కూడ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసి అభినందించారు.

సావిత్రీబాయిపూలేను ఆదర్శంగా తీసుకుందాం



మహిళా టీచర్లను సన్మానిస్తున్న

సిద్దిపేట ఎడ్యుకేషన్: జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని జాతీయ మహిళా ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ మోతుకూరి సంయుక్త అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మట్లాడారు. అనంతరం కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ సుజాత మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, కార్యదర్శి యాదగిరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి, నాయకులు కృష్ణ, నగేష్, విఘ్నేశ్వర్‌రెడ్డి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: మండల పరిధిలో పుల్లూరు గ్రామంలో స్వేరోస్ సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ పీడీ ఎగొండ స్వామిగౌడ్ హాజరై మాట్లాడుతూ ఆమె జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో అనుభవాలను ఇతరులు ఎవరు అనుభవించకుండా నిరంతరం పోరాడిన మహాయోధురాలన్నారు. అనంతరం స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ పాఠశాలలోని విద్యార్థులకు సావిత్రిబాయి సేవలను గుర్చి వివరించారు. అదేవిధంగా గ్రామ ఎంపీటీసీ సంతోషిని, పాఠశాల ఉపాధ్యాయురాలు స్వరూపరాణి, సుజాత, ఏఎన్ఎమ్ సునిత. అంగన్వాడీ టీచర్ పద్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజన ఆంజనేయులు, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్, ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, రాజెల్లయ్య, విద్యాకమిటీ చైర్మన్ కవిత పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

చేర్యాల(సిద్దిపేట): జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు క్రీడోత్సవాలు నిర్వహించారు. క్రీడోత్సవాలను ప్రారంభించిన అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బూరుగు సురేష్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ సంజీవులు, నవీన్, శివ, చింటూ, హరీశ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కృషి

సిద్దిపేటఅర్బన్: ప్రభుత్వం రైతాంగానికి అందిస్తున్న 24గంటల విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయమని సిద్దిపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వంపని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిష్టగౌడ్, చంద్రం పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అంజయ్య
అంశం: పశు వైద్యం
జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట):

సాక్షి: ఈ సీజన్‌లో పశువులకు సోకే వ్యాధులు ఏమిటి ?

అధికారి: ముఖ్యంగా శీతకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి వస్తుంది. ఇది వైరస్ ద్వారా సోకుతుంది. ఈ వ్యాధి ద్వారా పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతాయి.

సాక్షి: జిల్లాలో ఎన్ని తెలుపు, నలుపు పశువులు ఉన్నాయి?

అధికారి: సిద్దిపేట జిల్లాలోని 22 మండలాల్లో గల 399 గ్రామాల్లో 1,28,960 తెలుపు, 1,33,159 నలుపు పశువులు ఉన్నాయి.

సాక్షి: గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారా?

అధికారి: డిసెంబర్ 29నుంచి జనవరి 13వరకు జిల్లాలో గల పశువులకు పశువైద్యుడి ద్వారా టీకాలు వెస్తున్నాం. ఇప్పటికే దాదాపు 55,621 తెలుపు, 67,613 నలుపు పశువులకు టీకాలు వేశాం.

సాక్షి: ఈ టీకాలు ఉచితంగా వెస్తున్నారా?

అధికారి: ఈ టీకాలు ఉచితంగా వెస్తున్నాం, అందుకు ప్రతి పాడి రైతు తమ పశువులకు ఈ టీకాలు తప్పని సరిగా వెయించాలి. దీంతో పాడి పశువులను ఆరోగ్యంగా ఉంచవచ్చును.

సాక్షి: జిల్లాలో ఎంత మంది వైద్యాధికారులు ఈ టీకాల కార్యక్రమంలో పాల్గొంటున్నారు?

అధికారి: సిద్దిపేట జిల్లాలో 63 టీమ్‌ల ద్వారా అనగా ఒక్కో టీమ్‌లో 4 గురు చొప్పున వైద్యాధికారులు పాల్గొంటున్నారు.

కొమ్మూరి ఆర్థిక సహాయం

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వేచరేణి గ్రామ ఉపసర్పంచ్ తౌటె అశోక్ అప్పుల భాద భరించలేక ఇటీవల ఉరి వేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. ఆయన వెంట బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బూర్గు సురేష్‌గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి రాందాసు, సర్పంచ్ జ్యోతివెంకటేష్, ఎంపీటీసీ కనకయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్యాలెండర్‌ను శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల భవన నిర్మాణ స్థలదాత స్వర్గీయ గుళ్లపల్లి తిరుమల యాదగిరిరావు కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.శ్రీధర్, అధ్యాపకులు ఎన్.శ్యాంసుందర్, బి.విద్యాసాగర్‌రావు, ఆర్.శ్రీనివాస్, జి.రవి, ఎల్.పర్శరాములు, స్వప్న, ఆదిలక్ష్మి, సుష్మిత, సంతోషి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' పనులు ప్రారంభం..

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం డబుల్ బెడ్రూం పనులు ప్రారంభించారు. గతంలో గ్రామానికి 13 ఇళ్ల మంజూరు కావడంతో వేగంగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గ్రామానికి మరో 7 డబుల్‌బెడ్రూం ఇళ్ల మంజూరు కావడంతో శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజు మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

చేర్యాల(సిద్దిపేట): మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో 21వ రోజైన శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు స్వామి ద్రవిడ ప్రభంద ప్రవచణాలను పారాయణం చేశారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

కొమురవెల్లి(సిద్దిపేట): భారత ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కుడికుడి మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, పచ్చిమడ్ల స్వామి, సిలివేరు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన పోతుగంటి

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతి భవన్‌లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి రాందాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో కలిసిన ఆయన చేర్యాల నియోజక వర్గ సమస్యను రాష్ట్రపతికి వివరించినట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నంగునూరు(సిద్దిపేట): నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు పేరిట తయారు చేసిన దీ లీడర్ క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు నార్మపురం రామ్మోహన్ మంత్రి హరీశ్‌రావు చేసిన అభివృద్ధి పనులను క్యాలెండర్ రూపంలో ఆవిష్కరించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదుసూదన్, నందు, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతినాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ స్వచ్ఛత దిశగా దుబ్బాక

- స్వచ్ఛ దుబ్బాకలో భాగస్వాములవుతున్న ప్రజలు
- కేంద్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లక్ష్యంగా ముందుకు
- దుబ్బాకలో పర్యటిస్తున్న కేంద్ర బృందం



చెత్తవేయకుండా ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు



దుబ్బాకలో వాల్‌పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

స్వచ్ఛసర్వేక్షణ్–2018 లో పోటీపడుతున్న దుబ్బాక నగరపంచాయతీలో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం పర్యటిస్తోంది. సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం తీసుకుంటున్న చర్యలు, సాధించిన పురోగతిని కేంద్ర బృందం పరిశీలిస్తుంది. కేంద్ర బృందం ఇచ్చే నివేధిక ఆధారంగానే దేశంలో ఉత్తమ పట్టణాల జాబితాలో ర్యాంకులు ఇస్తుంది.

దుబ్బాక టౌన్: సంపూర్ణ స్వచ్ఛత దిశగా దుబ్బాక నగర పంచాయతీ పరుగులు పెడుతోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో దుబ్బాక పట్టణానికి జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడమే లక్ష్యంగా నగర పంచాయతీ దూసుకెళ్తోంది. ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి దుబ్బాక పట్టణం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించడంతో శరవేగంగా పట్టణ రూపురేఖలు మారిపోతున్నాయి. స్వచ్ఛత సాధించేందుకు ప్రజలు తమ వంతుగా కృషి చేయాలని దుబ్బాక నగరపంచాయతీ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పిలుపునివ్వడంతో ప్రజలు భాగస్వాములవుతున్నారు. దుబ్బాక పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపడుతున్న బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని, పారిశుద్ధ్య సైనికులే మన ఆరోగ్యానికి, సంతోషానికి కారణమని వీరికి సహకరిస్తూ స్వచ్ఛ దుబ్బాకను సాదిద్దామని ప్రచారం చేపట్టడంతో పాటుగా, పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ నర్సయ్య ఎప్పటికప్పుడు పలు సూచనలు చేస్తుండటంతో దుబ్బాక సంపూర్ణ పారిశుద్ధ్యం వడివడిగా అడుగులు వేస్తుంది.

నగరపంచాయతీలో 7 వేల ఇళ్లు..

దుబ్బాక నగర పంచాయతీలో దుబ్బాకతో పాటు లచ్చపేట, చెల్లాపూర్, దుంపలపల్లి, చేర్వాపూర్, ధర్మాజీపేట, మల్లాయిపల్లిలను విలీనం చేశారు. నగర పంచాయతీలో 20 వార్డులు ఏర్పాటు చేశారు. 7 వేలకు పైగా ఇళ్లుండగా 30 వేల వరకు జనాభా, 19 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు.

దేశంలోనే ప్రత్యేక గుర్తింపు దిశగా పరుగు..

స్వచ్ఛ సర్వేక్షణ్–2018 లో పోటీ పడుతున్న దుబ్బాక దేశంలోనే ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు పరుగులు పెడుతోంది. చెత్త రహిత పట్టణంగా మార్చడంతో పాటుగా ప్రతి ఇంటికీ తడి, పొడి చెత్త సేకరణ కోసం ప్రత్యేక బుట్టలు పంపిణీ చేస్తున్నారు. రోడ్లపై చెత్త వేస్తే రూ. 500 జరిమానా అంటూ పెద్ద ఎత్తున హెచ్చరిక బోర్డులను నగర పంచాయతీలో ఏర్పాటు చేశారు.

పర్యటిస్తున్న కేంద్ర బృందం..

రాష్ట్రంలోనే ఉత్తమ పట్టణంగా దుబ్బాక..



దుబ్బాక పట్టణం రాష్ట్రంలోనే మంచి పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దుబ్బాకపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ప్రేమ ఉంది. పట్టణాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారు. దుబ్బాకలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి, దుబ్బాక అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం, మంత్రి హరీశ్‌రావుకు దుబ్బాక ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారు. స్వచ్ఛ సర్వేక్షణ్–2018లో దేశంలో దుబ్బాక మంచి ర్యాంకు సాధిస్తుంది. –ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

స్వచ్ఛ దుబ్బాకకు సహకరించాలి



స్వచ్ఛ సర్వేక్షణ్–2018కు దుబ్బాక పట్టణం పోటీలో ఉంది. ప్రజల సహకారంతో దేశంలోనే ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఏ సమస్య ఉన్నా వివరాలు, ఫొటోలను పెడితే వెంటనే పరిష్కరిస్తాం.

–నగర పంచాయతీ కమిషనర్ గోల్కొండ నర్సయ్య



రాయపోలు(దుబ్బాక): మండలంలోని అనాజీపూర్‌లో కరెంట్ తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారిపై కూడా తీగలు కిందికి వేలాడుతుండడంతో వాహనాల రాకపోకలకూ ఇబ్బందిగా ఉంది. వీటిని సరిచేయాలని పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తీగలు తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

న్యూస్ బాక్స్

మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్ దంపతులు



రాయపోలు(దుబ్బాక): ఏఎంసీ చైర్మన్ జ్యోతి, ఆమె భర్త దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ మార్కెటింగ్‌శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కలుసుకుని పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ దంపతుల వివాహ దినోత్సవం అని తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు.

మల్లన్నస్వామి హుండీ లెక్కింపు



దుబ్బాకరూరల్: మండలంలోని శ్రీరేకులకుంట మల్లీకార్జునస్వామి దేవాలయం హుండీని శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా సిద్దిపేట, మెదక్ జిల్లాల దేవదాయ ధర్మదాయ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శివరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ బండారి రాంచంద్రం మాట్లాడుతూ దేవాలయ హుండీని లెక్కించగా మొత్తం రూ.210476ల ఆదాయం వచ్చిందన్నారున. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు.

వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

తొగుట(దుబ్బాక): తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం 10వ వార్సికోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పాగాల రాజిరెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ జనవరి 7న హైదరాబాద్‌లోని లలితాకళా వేదికలో నిర్వహిస్తున్నామన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు.జిల్లా నుంచి అధిక సంఖ్యలో నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని రాజిరెడ్డి కోరారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

రాయపోలు(దుబ్బాక): సాగునీటి ప్రాజెక్టుల్లో భాగంగా కాల్వల నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.భాస్కర్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాటలో భూ నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు కింద భూనిర్వాసితులకు చెల్లించిన పరిహారాన్నే సాగునీటి కాల్వల నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి సైతం ఇవ్వాలన్నారు. ఆయన వెంట నాయకులు ఆంజనేయులు, అయిలయ్య, కనకయ్య, లక్ష్మణ్, సద్దాం, నర్సయ్య, మల్లేశం ఉన్నారు.

ముత్యంరెడ్డి విమర్శలు అర్ధరహితం

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న సీఎం కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిపై లేనిపోని విమర్శలు చేయడం మాజీమంత్రి చెరుకు ముత్యంరెడ్డికి తగదని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి హితవు పలికారు. శుక్రవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ముత్యంరెడ్డి కాస్త ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొట్టం భైరయ్య, టీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సిద్ధాల సత్తయ్య, గొల్ల రాములు, సిరినేని వెంకటి, గొట్టం స్వామి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి నిధులు మంజూరు

తొగుట(దుబ్బాక): మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని సర్పంచ్ బుర్ర అనిత నర్సింలుగౌడ్ అన్నారు. శుక్రవారం భవన నిర్మాణానికి పంచాయతీ రాజ్ ఏఈ మహ్మద్ రఫీ ముగ్గుపోశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. అందులో కూర్చునేందుకు వీలులేకుండా తయారైందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దుబ్బాక: పీఈటీ అసోసియేషన్(టీఎస్) వార్షిక క్యాలెండర్‌ను శుక్రవారం దుబ్బాక మండల వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు, ఏఈఓ వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సౌందర్య, నాగచందర్, నవీన్‌కుమార్, రవీందర్, సుశీల, శ్రీనివాస్, మధు, భాను, జ్యోతి, శంకర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి..



రాయపోలు(దుబ్బాక): గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులు కూడా వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. వారికి ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే మరింత రాటుదేలి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పథకాలు సాధిస్తారు. ఇటీవల నిర్వహించిన స్కూల్‌ఫెడరేషన్స్ క్రీడల్లో రామారం, రాయపోలు తదితర పాఠశాలల విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ ప్రతిభ చూపారు. వారిని ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉంది.

– భాస్కర్, ఇందుప్రియాల్, దౌల్తాబాద్



మన దుబ్బాక
సాక్షి సిద్దిపేట
శనివారం | జనవరి | 6 | 2018

వెండితెర



దుబ్బాక:హలో
(శ్రీనివాస)–11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) –
11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో
(యాదగిరి)–11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

ద్విచక్ర వాహనాలు ఢీకొని పలువురికి గాయాలు

దుబ్బాకరూరల్: ద్విచక్రవాహనాలు ఢీకొని పలువురికి గాయాలైన సంఘటన దుబ్బాక – హబ్సిపూర్ రోడ్డులో శుక్రవారం సాయంత్రం జరిగింది. సంఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలిలా.. హబ్సీపూర్ నుంచి దుబ్బాక వైపు వస్తున్న ద్విచక్రవాహనం, దుబ్బాక వైపు నుంచి హబ్సిపూర్ వైపుకు వెళ్తున్న ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనదారులు పర్వేజ్, స్వామి, రాజయ్యలకు తీవ్ర గాయాలు కావడంతో దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బియ్యం అందజేత



దుబ్బాక: పట్టణ కేంద్రంలోని సరస్వతీ నగర్‌కు చెందిన ఆలేటి రామవ్వ గత కొద్ది రోజులుగా పక్షపాతంతో బాధపడుతోంది. విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ ఏల్పుల గౌతమీ చేనేత సహాకార సంఘం చైర్మన్ బోడ శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం బాధితురాలికి బియ్యం, పండ్లు, బ్రెడ్ అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఇస్తారిగల్ల స్వామి, గజం కల్యాణ్, జనగామ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



రాంచంద్రం

దుబ్బాక: మండల పరిధిలోని బొప్పాపూర్ –లచ్చపేట ఎక్స్‌రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోనే రోడ్డు నిర్మాణానికి రూ. 18.50 కోట్లు మంజూరు చేయించారని మాజీ సర్పంచ్ కోనాపురం రాంచంద్రం అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాళ్లు రప్పలతో ఉన్న రోడ్డుపై పాదచారులు, వాహనదారులు రాకపోకలు సాగించాలంటే నరకయాతన పడాల్సి వచ్చేదన్నారు. ఇబ్బందిగా ఉన్న రోడ్డు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతుల కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు.

కేంద్ర బృందం ఇంటింటి సర్వే



దుబ్బాక టౌన్: పట్టణంలో ఢిల్లీ నుంచి వచ్చిన స్వచ్ఛ సర్వేక్షణ్ – 2018 కేంద్ర బృందం శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించింది. కేంద్ర బృందం సభ్యులు సోమనాథ్, రాజశేఖర్, ప్రశాంత్ ఇంటింటా సర్వే చేపడుతూ మరుగుదొడ్లు, డ్రైయినేజీ వ్యవస్థ , మంచినీటి వసతి తదితర విషయాలను అడిగి తెలుసుకుంటున్నారు. మురుగు నిల్వ ఉండకుండా ఏలాంటి చర్యలు చేపడుతన్నారు, చెత్త సేకరణ ఏలా చేస్తున్నారు అని స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు.పట్టణంలోని ఇళ్లతో పాటు వ్యాపార సముదాయాలకు వెళ్లి పలు విషయాలపై ఆరా తీశారు. శనివారం కూడా కేంద్ర బృందం పట్టణంలో పర్యటించనుంది. కేంద్ర బృందంకు ప్రజలు సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ నర్సయ్య కోరారు.

Zone Guide

నేడు గ్రామసభలు

రాయపోలు(దుబ్బాక): మల్లన్న సాగర్ కాల్వల నిర్మాణానికి భూసేకరణ చేస్తున్న గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు దౌల్తాబాద్ ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ మచ్చేందర్ తెలిపారు. దొమ్మాట, సూరంపల్లి, లింగరాజుపల్లి గ్రామాల్లో ఈ మేరకు భూసేకరణపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

నేడు కూరగాయల సంత

దుబ్బాకరూరల్: పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రతి శనివారం కూరగాయల సంత నిర్వహిస్తారు. సంతకు మండలంలోని రైతులు, ప్రజలే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన ప్రజలు, రైతులు వచ్చి కూరగాయల క్రయవిక్రయాలు చేస్తారు.

పీఈటీ జ్యోతికి ఘనంగా సన్మానం



జ్యోతిని సన్మానిస్తున్న పీఈటీలు

దుబ్బాక: కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన పీఈటీ జ్యోతి పీఈటీల వృత్తికి ఖ్యాతీ తెచ్చిందని జెడ్పీటీసీ ఏల్పుల గౌతమీ ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు, ఎంఈఓ వెంకటయ్య అన్నారు. శుక్రవారం దుబ్బాక నరగ పంచాయతీ పరిధిలోని ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న ఎల్ది జ్యోతి ఇటీవల ఆఫ్రికా దేశంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించింది. ఆమెకు స్థానిక మండల వనరుల కేంద్రంలో పీఈటీ టీచర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సౌందర్య, నవీన్‌కుమార్, రవీందర్, సుశీల, శ్రీనివాస్, మధు, భాను తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: కృషి పట్టుదలతో ఏదైనా సాధించినప్పుడే నిజమైన తృప్తి ఉంటుందని జెడ్పీటీసీ సభ్యురాలు ఎల్పుల గౌతమీ అన్నారు. కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతిని మండల వ్యాయామ ఉపాధ్యాయులు శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మణరావు, మండల విద్యాధికారి వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు సౌందర్య, నవీన్‌కుమార్, నాగచందర్, రవీందర్, సుశీల, శ్రీనివాస్, మధు, భాను, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

దళితులపై దాడులు సిగ్గుచేటు



మిరుదొడ్డి(దుబ్బాక): బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు జరగడం సిగ్గుచేటని రూరల్ సోషల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్ఎస్‌డీఎస్) వ్యవస్థాపకుడు పల్లెటూరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఓ దళితుడి చేత పోలీసులు కాలి బూట్లను నాకించడంతో పాటు కాళ్లు మొక్కించడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో దళితులపై జరుగుతున్న అరాచకాలపై అడ్డుకట్టవేయాలన్నారు. అందుకు దళిత బహుజనులు ఐక్య పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బోడెల్లి ఎల్లం, సుంచు ముత్యాలు, గుండిగారి మల్లేశం పాల్గొన్నారు.

నేడు నేరెళ్లకు పాదయాత్ర

దుబ్బాక టౌన్: రాజన్న సిరిసిల్లా జిల్లా నేరెళ్ల ఘటనకు కారకులైన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు టీజేఏసీ, వామపక్షాల ఆధ్వర్యంలో తలపెట్టిన చలో నేరెళ్ల పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం దుబ్బాకలో చలో నేరెళ్ల పాదయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఇసుక లారీ ఢీకొన్న సంఘటనలో భూమయ్య చనిపోవడం దీనికి సంబంధించిన ఇసుక మాఫీయాను కాపాడుకుంటూ అమాయకులను చిత్రహింసలకు గురిచేయడం దారుణమన్నారు. నేడు సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు తలపెట్టిన పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజుయాదవ్, రవీందర్,దరువు సురేశ్, సాదీక్ పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలి

దుబ్బాకరూరల్: ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు అఖిలపక్ష బృందాన్ని సీఎం కేసీఆర్ వెంటనే ఢిల్లీకి పంపించి ఒత్తిడి తేవాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇస్తారిగల్ల ఎల్లంమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎల్లం మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష సాధింపుతోనే మాదిగలను అణచి వేస్తోందన్నారు. మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన ఉద్యమం ఆగదన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టేంత వరకు ఉద్యమిస్తామన్నారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, గురవయ్య, నర్సింలు, శ్రీకాంత్, రాజు, డి.నర్సింలు, బాల్‌రాజు, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం



రాయపోలు(దుబ్బాక): నిరుపేదలకు అండగా ఉండేందుకు కృషిచేస్తామని దుబ్బాక నియోజకవర్గ టీఆర్ఎస్వీ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు సోలిపేట సతీశ్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లిలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మంత్రి మల్లేశం మూత్రపిండాల వ్యాధితో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. రెండు మూత్రపిండాలు పాడవడంతో కనీసం వైద్యం చేయించుకోలేకపోతున్న విషయాన్ని తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేసిన సతీశ్‌రెడ్డి.. సిద్దిపేటలోని డయాలసిస్ కేంద్రంలో వైద్యం అందించేందుకు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా రూ.20వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రణం జ్యోతి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు, గొడుగుపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు భూపాల్‌రెడ్డి, అంజి, శ్రీధర్, రామచంద్రం గౌడ్ ఉన్నారు.

గొల్లకుర్మల సంక్షేమానికి కృషి

తొగుట(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కుర్మల సంక్షేమానికి కృషి చేస్తుందని తొగుట సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గొర్ల మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దగొల్ల నర్సయ్య, ఐలయ్య, యాద గిరి, రవి, రాములు, కొమురయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



వెంకట్రామిరెడ్డి
అంశం : హరితహారం
ఎంపీడీఓ,దౌల్తాబాద్

రాయపోల్(దుబ్బాక):

సాక్షి: హరితహారంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. ఎలా సాధ్యమైంది?

అధికారి: అవును మూడోవిడత హరితహారంలో ఇప్పటివరకు రాష్ట్రంలో దౌల్తాబాద్ మొదటి స్థానంలో కొనసాగుతోంది. సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యపడింది.

సాక్షి: మండలంలో ఎన్ని మొక్కలు నాటారు.?

అధికారి: ఈ సీజన్‌లో 11లక్షల మొక్కలు నాటాం. రోజుకు దాదాపు 30 నుంచి 40వేలు మొక్కలు నాటాం.

సాక్షి: ఏఏ ప్రాంతాలలో మొక్కలు నాటారు.?

అధికారి: ఫారెస్ట్ ప్లాంటేషన్ తోపాటు రోడ్డుకు ఇరుపక్కలా, పాఠశాలలు, ప్రభుత్వ స్థలాలు, రైతుల పొలాలు, చెరువు, కుంటల కట్టల వెంట మొక్కలు నాటాం.

సాక్షి: మొదటి స్థానం ఎలా సాధించారు.?

అధికారి: నిరంతర పర్యవేక్షణ, సిబ్బంది తో రోజు మాట్లాడి పురమాయించడం, ప్రజాప్రతినిధులను సహాయ, సహకారాలు కోరడంతో దౌల్తాబాద్ ఈ స్థానంలో ఉంది.

సాక్షి: మొక్కల సంరక్షించే బాధ్యత తీసుకుంటారా.?

అధికారి: మొక్కలు నాటించి చేతులు దులుపుకోవడం కాదు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలన్నింటికీ ట్రీగార్డులు ఏర్పాటు చేయించాం. ఊతకర్రలు పెట్టాం. నిత్యం ట్యాంకర్లతో నీరుపట్టిస్తున్నాం. ఎక్కడైనా చనిపోయిన మొక్కలుంటే ఆస్థానంలో తిరిగి నాటిస్తున్నాం. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను రక్షించేలా అవగాహన కల్పిస్తున్నాం.

టాయ్‌లెట్‌కు క్యూ కట్టాల్సిందే..

- హైస్కూళ్లలో అరకొర టాయిలెట్లు
- ఇబ్బందుల్లో బాలికలు
- వర్గల్ మండలంలో దుస్థితి



చౌదరిపల్లి హైస్కూల్‌లో అసంపూర్తిగా..

వర్గల్(గజ్వేల్): ఉన్నత పాఠశాలలను టాయిలెట్ల కొరత వేధిస్తోంది. మూత్రానికి వెళ్లాలంటే చాంతాడంత క్యూ కట్టాల్సిన దుస్థితి దాపురించింది. రేపటి పౌరుల బాధలు మాకెందుకు అన్నట్లు యంత్రాంగం వ్యవహరిస్తోంది. వర్గల్ మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ఈ దయనీయ స్థితి నెలకొంది.

వర్గల్ మండలంలో 10 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 1327 మంది బాలురు, 1298 మంది బాలికలు చదువుకుంటున్నారు. ప్రతి పాఠశాలలో బాలబాలికలకు సౌకర్యవంతంగా టాయిలెట్లు నిర్మించాలని న్యాయస్థానం నిర్దేశించింది. పాఠశాలల్లో టాయిలెట్ల కొరత మాత్రం విద్యార్థులను వేధిస్తోంది.

మూడు స్కూళ్లు మినహాయిస్తే..

మండలంలో 10 హైస్కూళ్లకు గాను మీనాజీపేట, తున్కిఖాల్సా, మైలారంలో మాత్రమే సరిపడా టాయిలెట్లు ఉన్నాయి. వర్గల్ హైస్కూల్‌లో 590 మంది విద్యార్థులకు ఆరు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయి. ఇక్కడ మరో 7 టాయ్‌టెల్లు అవసరం. అదేవిధంగా నెంటూరులో 312 మంది విద్యార్థులకు 2 టాయిలెట్లు ఉన్నాయి. మరో 5 టాయిలెట్లు అవసరం. మజీద్‌పల్లిలో 313 మందికి ఒక టాయిలెట్ బ్లాకు ఉండగా, మరో నాలుగు అవసరం. వేలూరులో 391 మంది విద్యార్థులకు 2 టాయిలెట్ బ్లాకులు ఉండగా మరో ఏడు నిర్మించాల్సి ఉంది. నాచారంలో 89 మంది విద్యార్థులు, రెండు టాయిలెట్ బ్లాకులు ఉండగా మరో టాయిలెట్ బ్లాక్ అవసరం. గౌరారంలో 169 మంది విద్యార్థులకు రెండు టాయిలెట్ బ్లాకులు ఉండగా మరో రెండు నిర్మిస్తే విద్యార్థులకు ఇబ్బంది తీరుతుందని మండల విద్యాశాఖ గత వేసవిలోనే ప్రతిపాదనలు పంపింది.



చౌదరిపల్లి స్కూల్‌లో బాలికల క్యూ

చౌదరిపల్లిలో మరింత దయనీయం..

చౌదరిపల్లి హైస్కూల్‌లో విద్యార్థుల కోసం అసలు టాయిలెట్ బ్లాకులే నిర్మించలేదు. దీంతో విద్యార్థులు ఇంటర్వెల్ సమయంలో ప్రైమరీ స్కూల్ టాయిలెట్ల వద్ద చాంతాడంత క్యూ కట్టాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఇక్కడ టాయిలెట్ బ్లాకుల నిర్మాణం అసంపూర్తి దశలో నిలిచిపోయిన తీరు, విద్యార్థుల ఇబ్బందులను ×సాక్షి₹ పలుమార్లు ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తెచ్చింది. పనులు స్లాబ్ లెవెల్‌కు పరిమితం కాగా టాయిలెట్ బ్లాకులలో పెరిగిన పిచ్చిమొక్కలు అధికారుల నిర్లక్ష్యాన్ని చెప్పకనే చెబుతున్నాయి.

సర్దుకు పోతున్నాం..



హైస్కూల్‌కు మూడేళ్ల క్రితం టాయిలెట్ బ్లాకు మంజూరైంది. నిర్మాణం పూర్తి కాలేదు. దానిని నిర్మిస్తే కొంత ఇబ్బంది తొలగిపోతుంది. మా స్కూల్లో టాయిలెట్లు లేకపోవడంతో ప్రాథమిక పాఠశాల పిల్లల టాయిలెట్లు అనివార్యమయ్యాయి. సర్దుకు పోవాల్సి వస్తోంది. వీలైనంత త్వరగా అసంపూర్తిగా ఉన్న బ్లాక్‌ను పూర్తి చేయిస్తే ఇబ్బంది తీరుతుంది.

–వెంకట్‌రెడ్డి (హెచ్‌ఎం చౌదరిపల్లి)

చాలా ఇబ్బంది ..



హైస్కూల్ పిల్లల కోసం ప్రత్యేకంగా టాయిలెట్లు లేవు. ప్రైమరీస్కూల్ పిల్లల టాయిలెట్లే మాకు దిక్కయ్యాయి. ఇంటర్వెల్ సమయంలో అక్కడ లైన్ కట్టాల్సిందే. మా బాధలను గడా సారుకు పోస్టుకార్డుల రూపంలో నివేదిచాం. ఇబ్బందులు తీర్చాలని కోరినం. అదే ఆశతోనే ఉన్నం.

– కే జ్యోతి (చౌదరిపల్లి విద్యార్థిని)

ప్రతిపాదనలు పంపాం..



మండలంలోని ఉన్నత పాఠశాలల్లో మొత్తం 27 టాయిలెట్ బ్లాకులు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యతో పోల్చితే అదనంగా మరో 28 టాయిలెట్ బ్లాకులు అవసరమని గత వేసవిలో విద్యాశాఖ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదించాం. చౌదరిపల్లిలో టాయిలెట్లు బ్లాకులు అర్ధాంతరంగా నిలిచిపోయిన మాట వాస్తవమే. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తా.

–రాములు (ఎంఈఓ–వర్గల్)



కొండపాక(గజ్వేల్): సిద్దిపేట నుంచి మర్పడ్గ, సిర్సనగండ్ల , దమ్మక్కపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి వెళ్లేందుకు బీటీ రోడ్డు సౌకర్యం ఉంది. బీటీ రోడ్డుకు ఆనుకొని ఉన్న వ్యవసాయ పంట పొలాల్లోంచి వృథా నీరంతా బీటీ రోడ్డుపై చేరుతోంది. దీంతో బీటీ రోడ్డుపై తారుపోయి రోడ్డంతా కంకర తేలి ప్రమాదాలకు కారణం అవుతోంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

న్యూస్ బాక్స్

గజ్వేల్ ఇన్‌చార్జి ఏసీపీగా మహేందర్



గజ్వేల్: గజ్వేల్ ఏసీపీగా హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ శుక్రవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. కొద్ది రోజులుగా ఇక్కడ ఇన్‌చార్జి ఏసీపీగా వ్యవహరిస్తున్న బాలాజీ సిద్దిపేట కమిషనరేట్‌లో ట్రాఫిక్ విభాగానికి సంబంధించి పూర్తిస్థాయి బాధ్యతలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే హుస్నాబాద్ ఏసీపీకి అదనపు బాధ్యతలు అప్పగించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

గజ్వేల్‌రూరల్: గ్రామాల్లో చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చిన్నమల్లయ్య సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అక్కారంలో నిర్వహించిన ఎన్సీడీ(నాన్ కమ్యూనికబుల్ డీసీస్) శిబిరంలో ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వైద్య శిబిరాల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇక్కడ వ్యాధిని గుర్తించడంతో పాటు దాని నియంత్రణకు సైతం వైద్యులు చికిత్స అందిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయుత ధర్మదీక్షను జయప్రదం చేయండి

జగదేవ్‌పూర్:

గజ్వేల్‌లో ఈనెల 7న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన ×అయుత ధర్మదీక్ష₹ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ(తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్) జగదేవ్‌పూర్ మండలశాఖ అధ్యక్షుడు నరేందర్ కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల భద్రతకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఉద్యోగులు సభలో గొంతెత్తాలని కోరారు.

లోకల్ వాయిస్

ఫీడర్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలి



కొండపాక (గజ్వేల్): కొండపాక మండలంలోని మర్పడ్గ శివారులో 132/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నుంచి మర్పడ్గ, సిర్సనగండ్ల, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లోని ఇళ్లకు విద్యుత్తు సరఫరా జరుగుతుంది. ఈ మూడు గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలోనైనా సరఫరా విషయంలో సమస్య తలెత్తితే మూడు గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారు. దీంతో మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ గ్రామానికి సపరేటుగా విద్యుత్తు సరఫరా అయ్యేందుకు ఫీడర్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

–బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (సిర్సనగండ్ల)

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...


మన గజ్వేల్
సాక్షి సిద్దిపేట
శనివారం | జనవరి | 6 | 2018

వెండితెర



గజ్వేల్:హలో (యాదగిరి)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) - 11.00,2.00,6.009.00
దుబ్బాక:హలో (శ్రీనివాస)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

కాల్వల భూసేకరణకు సహకరించాలి

గజ్వేల్:

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కాల్వల ఏర్పాటు కోసం రైతులు సహకరించాలని గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని క్యాసారంలో రైతులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా పంట కాల్వలు ఏర్పాటు చేశారు. క్యాసారంలో కాల్వల ఏర్పాటు కోసం 57.34 ఎకరాల భూమి అవసరమున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. కాల్వలలో భూములు కోల్పోతున్న రైతులు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం భూములు కోల్పోతున్న వారిని ఆదుకునేందుకు అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నాచారం, గౌరారంలో హెల్త్‌క్యాంపులు



నాచారంలో బీపీ చూస్తున్న ఏఎన్‌ఎం

వర్గల్(గజ్వేల్):

జాతీయ క్యాన్సర్, మధుమేహ, గుండె సంబంధ వ్యాధులు, పక్షవాత నివారణ కోసం గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం వర్గల్ మండలం నాచారం, గౌరారం గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు గూడూరి శ్రీనివాస్, భూంరెడ్డి నర్సింహారెడ్డి ఈ క్యాంపులు ప్రారంభించారు. రెండు గ్రామాల్లో దాదాపు 500 మందికి వర్గల్ ఆస్పత్రి సబ్‌సెంటర్ల ఏఎన్‌ఎమ్‌లు, ఇతర సిబ్బంది బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాలను డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ బలరాం, వర్గల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు అందజేశారు.

నాణ్యతకు తిలోదకాలు..



కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాక నుంచి తిమ్మారెడ్డిపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై ఉన్న కొమురవెల్లి కమాన్ వద్దకు వెళ్లేందుకు ఇటీవల బీటీ రోడ్డును నిర్మించారు. రోడ్డు నిర్మాణ విషయంలో కాంట్రాక్టరు నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో రోడ్డుకు ఇరువైపులా పోసిన మట్టి వర్షాలకు కోసుకు పోయిందని కొండపాక గ్రామస్తులు తెలిపారు. అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే భారీ వర్షాలకు బీటీ రోడ్డు కొట్టుకు పోతుందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు స్పందించి కోసుకు పోయిన రోడ్డు పక్కన అంచులకు మట్టిని పోస్తూ రోలింగ్ చేయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎం క్యాంపు కార్యాలయ సందర్శన

- పనుల తీరును పరిశీలించిన సుద్దాల సుధాకర్‌తేజ



సూచనలు చేస్తున్న సుద్దాల సుధాకర్‌తేజ

గజ్వేల్: గజ్వేల్‌లో నిర్మిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మినీ క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం ప్రముఖ వాస్తుప్లానర్ సుద్దాల సుధాకర్‌తేజ సందర్శించారు. ఈ సందర్భంగా తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులతీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గేటు ముందు భాగంలో సెంట్రీ రూం, భవనంలో పైకి వెళ్లడానికి లిఫ్ట్, ట్రాన్స్‌ఫార్మర్ గది నిర్మాణాలకు సంబంధించిన మార్పులను సూచించారు. ఆయనతో గజ్వేల్ ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ బాలప్రసాద్ ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



చేబర్తిలో గ్రామసభ

జగదేవ్‌పూర్(గజ్వేల్): గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని చేబర్తి సర్పంచ్ బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్కూక్ మండలంలో గ్రామసభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు సర్పంచ్‌కు, అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో సుమారు రెండు కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే మిషన్‌భగీరథ పైపులైన్ లీకేజీను వెంటనే సరిచేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, నాయకులు నహీం, నర్సింలు, రాందాస్‌గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పీర్లపల్లిలో...

జగదేవ్‌పూర్ మండలంలోని శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తుల సమక్షంలో చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ, కార్యదర్శి .రాధ, నాయకులు యాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌పై తప్పుడు ప్రచారం వద్దు

కొండపాక (గజ్వేల్): కొండపాకలో కులాల మధ్య జరుగుతున్న గొడవల్లోకి డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ స్థానిక ప్రజా ప్రతినిధులు మాట్లాడటం సరైందికాదని ఉప సర్పంచ్ ఆరె భాస్కర్, మాజీ సర్పంచ్ బైరి రామక్రిష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కొండపాకలో శుక్రవారం వారు మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డికి పెరుగుతున్న ఆధారణను చూస్తూ కొందరూ స్వార్థపరులు కొండపాకలో జరుగుతున్న గొడవలకు లింకు కలపడం బాధాకరమన్నారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలతో గ్రామంలో కులాల మధ్య మరింతగా చిచ్చులు రేగే ప్రమాదం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కులాల మధ్య చెలరేగిన గొడవలకు స్థానిక ప్రజా ప్రతినిధులే ముగింపు పలకాలన్నారు. కార్యక్రమంలో నాయకులు న్నారు.

అథ్లెటిక్స్ పోటీలో విద్యార్థిని ప్రతిభ



జగదేవ్‌పూర్(గజ్వేల్): సిద్దిపేటలో నిర్వహించిన అథెటిక్స్ పోటీలో జగదేవ్‌పూర్‌లో ఎస్వీఎన్ పాఠశాల విద్యార్థిని మానస ప్రతిభ చాటి తృతీయస్థానంలో గెలుపొందారు. పాఠశాలలో మానస 5వ తరగతి చదువుతుంది. పరుగు పందెంలోని 100 మీటర్ల పోటీల్లో మానస తమ సత్తాను చాటి తృతీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింలు, ఉపాధ్యాయులు మానసను అభినందించారు.

Zone Guide

నేడు డయల్ యువర్ డీఎం

గజ్వేల్‌రూరల్: ప్రజారవాణా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ×డయల్ యువర్ డీఎం₹ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గజ్వేల్- ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పాల్ తెలిపారు. శనివారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు ×డయల్ యువర్ డీఎం₹ కార్యక్రమం జరుగుతుందని, జీపీపీ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను 9959226270 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'రామకోటి' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


గజ్వేల్‌రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ×శ్రీ రామకోటి భక్తసమాజం₹ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామకోటి రామరాజు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏ4 సైజు పేపర్‌లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా చుక్కలతో కూడిన రంగుల ముగ్గులను వేసిన మహిళలు వాటిని స్వయంగా కానీ... పోస్టల్ ద్వారా ఈనెల 12లోగా ×శ్రీరామకోటి భక్తసమాజం, రామకోటి రామరాజు. ఇంటినంబర్ 5-184, విద్యానగర్, గజ్వేల్, జిల్లా సిద్దిపేట, పిన్ నంబర్ : 502278కు పంపించాలన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 50మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. తాలుకా స్థాయిలో జరిగే ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు తప్పనిసరిగా తమ పేరు, ఫోన్ నంబర్ రాయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849847944 నంబరులో సంప్రదించాలని చెప్పారు.

రబీసాగుపై రైతులకు అవగాహన



వర్గల్(గజ్వేల్): మండలంలోని గౌరారంలో గురువారం రాత్రి సింజెంటా కంపెనీ ప్రతినిధులు రబీసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రబీలో వరి, మొక్కజొన్న, బీన్స్ తదితర కూరగాయల సాగులో ఆచరణీయ పద్ధతులను కంపెనీ ప్రతినిధి శ్రావణ్‌కుమార్ వివరించారు. వివిధ తెగుళ్ల గుర్తించడమెలా, ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలో సూచించారు.

ఇంటర్వ్యూ



పద్మ
అంశం : అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు
ఐసీడీఎస్,ఏపీఎం

కొండపాక(గజ్వేల్):

సాక్షి: మండలంలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి.?

అధికారి: 57కేంద్రాలున్నాయి.

సాక్షి: అందులో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు ఉన్నాయి.?

అధికారి: 34 ప్రభుత్వ భవణాలు, 13 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.

సాక్షి: వర్షాలకు ఊరుస్తున్న భవనాలు ఉన్నాయా. ?

అధికారి: ఖమ్మంపల్లి, బందారం, సిర్సనగండ్ల, రాంపల్లి, బొబ్బాయిపల్లి, ముద్దాపురం, మర్పడ్గ గ్రామాల్లో వర్షాలకు ఊరుస్తుంటాయి.

సాక్షి: అన్ని కేంద్రాల్లో వర్కర్లు, ఆయాలు ఉన్నారా .?

అధికారి: రాంపల్లిలో అంగన్‌వాడీ వర్కరు, మర్పడ్గ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో ఆయా పోస్టులు ఖాళీలు ఉన్నాయి .

సాక్షి: మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంత మంది పిల్లలు వస్తున్నారు . ?

అధికారి: 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల లోపు 900 మంది పిల్లలు వస్తున్నారు.

సాక్షి: కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలు నాణ్యతగా ఉంటున్నాయా ?

అధికారి: ఇదివరకు ఆ సమస్య ఉండేది ప్రస్తుతం బానే ఉంది.



నిలువెత్తు నిర్లక్ష్యం



కోహెడరూరల్(హుస్నాబాద్): తీగలకుంటపల్లి నుంచి కోహెడకు వెళ్లే రోడ్డు పక్కన ఇలా రెండు స్తంభాలు విరిగి రోజులు గడుస్తున్నా ఇటు వైపు చూసిన అధికారి లేడు. ఇప్పటికైనా విద్యుత్ సిబ్బంది స్పందించి పెను ప్రమాదం జరగక ముందే స్తంభాలను మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

న్యూస్ బాక్స్

కవి మాణిక్యలింగంకు సన్మానం



మాణిక్య లింగంను సన్మానిస్తున్న అక్షయ ఫౌండేషన్ సభ్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని గుండారెడ్డిపల్లికి చెందిన వరకవి సిద్దప్ప వారుసుడు కవి మాణిక్యలింగంను అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ..ప్రపంచ తెలుగు మహాసభల్లో సిద్దప్ప వరకవి పేరుతో స్వాగత తోరణం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గంగుల రమేశ్, సత్యనారయణ, నరాల కోటీశ్వర్, సిద్దరామప్ప తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు గుర్తింపునివ్వాలి

మద్దూరు(హుస్నాబాద్): మేడారం సమ్మక్క–సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని జెడ్పీటీసీ నాచగోని పద్మవెంకట్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ..దేశంలోనే పెద్ద గిరిజన జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో దాసరి పద్మారెడ్డి, వేల్పుల రమేశ్, డాకురి తిరుపతి రెడ్డి, పంగ ఎల్లయ్య, బొప్పె నాగయ్య పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

గొల్లకుర్మల గోస

- ఉమ్మడి మండలంలో 912 మందికి అందని గొర్రెల యూనిట్లు
- ఎప్పుడువస్తాయో తెలియక లబ్ధిదారుల ఎదురు చూపులు
- పంపిణీ చేసిన 654 యూనిట్లలో 500 గొర్రెలు మృతి
- పరిహారం విషయాన్ని పట్టించుకోని అధికారులు
- గందరగోళంగా గొర్రెల పంపిణీ పథకం

హుస్నాబాద్‌రూరల్:తెలంగాణ ప్రభుత్వం గొల్లకుర్మలు ఆర్థికాభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ గొల్లకుర్మకు గొర్రెల యూనిట్ అందించే పథకానికి శ్రీకారం చుట్టుంది. అంచనాకు మించి గొల్లకుర్మల నుంచి దరఖాస్తులు రావడంతో గొర్రెల పంపిణీ మూడు నెలలుగా నిలిచి పోయింది. దీంతో మొదటి విడుతలో ఎంపికైన లబ్ధిదారులు గొర్రెలు ఎప్పుడు వస్తాయోనని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. మొదటి విడుత లబ్ధిదారులకే గొర్రెలు అందకపోతే రెండో విడత వారికి ఇంకా ఎప్పుడు అందుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలలో మొత్తం 3,220 మంది లబ్ధిదారులు ఉండగా, అందులో మొదటి విడుతకు 1566 మందిని ఎంపిక చేశారు. ఇందులో మూడు దఫాలుగా 654 మందికి గొర్రెల యూనిట్లను అందించారు. ఇక ఆరు నెలల నుంచి 912 లబ్ధిదారులు డీడీలకు డబ్బులు పట్టుకొని ఎదురు చూస్తున్నారు. 119 మంది డీడీలు తీసుకొని ఎప్పుడు అధికారుల నుంచి పిలుపు కోసం ఆత్రుతగా చూస్తున్నారు. ప్రభుత్వం త్వరగా తమకు గొర్రెలను పంపిణీ చేయాలని వారు కోరుతున్నారు.



మిగిలిన 5 గొర్రెలతో లబ్ధిదారుడు వెంకటయ్య

మండలం	లబ్ధిదారులు	మంజూరైన యూనిట్లు	పంపిణీ
హుస్నాబాద్	1280	612	252
అక్కన్నపేట	1940	954	402
మొత్తం	3220	1566	654

చనిపోయిన గొర్రెల లెక్కేది?

ప్రభుత్వం పంపిణీ చేసిన వాటిలో దాదాపు 500 గొర్రెలు చనిపోయాయి. ప్రభుత్వం ఈ గొర్రెలకు బీమా చేసినా చనిపోయిన వాటిని అధికారులు కనీసం పరిశీలించకపోవడంతో వాటికి పరిహారం వస్తుందో లేదోనన్న ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొంది. చనిపోయిన వాటికి పరిహారం అందించాలని గొల్ల కుర్మలు కోరుతున్నారు.

పెట్టిన పైసలైనా వచ్చేనా?



సర్కార్ లోను గొర్రెలు ఇత్తమంటే 32,000 కడితిమి. ఖర్చులు మరో 6 వేలు వరకు వచ్చే. వాటిని తెచ్చి కాసుకుందామని అనుకుంటే 10 గొర్రెలు సచ్చిపాయే. ఆ..రాజ్యం గొర్లు వచ్చి ఉన్న గొర్రెలకు రోగాలు అంటుపెట్టే. పుట్టిన పిల్ల పుట్టినట్టు సచ్చిపోవట్టే. ఏమందు పోసినా గొర్రె పిల్లలు పిట్టల లెక్కన రాలి పోతన్నయి. పెట్టిన పైసలు కూడా వచ్చేటట్లు లేదు.

– పోశవేని వెంకటాద్రి, కిషన్‌నగర్

15 గొర్రెలు సచ్చిపోయినయి..



కేసీఆర్ గొర్రెలు ఇత్తాండని పాలు ఇచ్చే ఆవులను అమ్ముకొని డీడీలు కట్టినం. గొర్ల కోసం పోతే అక్కడ తిరుగంగా తిరుగంగా బక్క చిక్కన గొర్రెలు దొరుకినయి. వాటిని పెంచుదామనుకుంటే మాయదారి రోగాలు వచ్చి ఒకటేనుక ఒకటి 15 గొర్రెలు సచ్చిపాయే. పాలు ఇచ్చే ఆవుపాయే, ఇచ్చిన గొర్రెలు పోయి 5 గొర్రెలు మిగిలితే వాటిని పట్టుకోని గోర్లు కాసేందుకు జీతం ఉన్న.

– చెరుకు వెంకటయ్య, గాంధీనగర్

నిధులు ఇస్తే గొర్రెలకు పోతం



ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వరకు గొర్రెలను కొనుగోలు చేసినం. 40 శాతం మందికి గొర్రెల యూనిట్లు అందించినం. మొదటి విడుత లబ్ధిదారులు అయిపోయిన తర్వాత రెండవ విడుతవారికి గొర్రెలు అందిస్తాం. ప్రతీ గొర్రెకు రూ. 5 వేల బీమా చేసినం. చనిపోయిన వాటి స్థానంలో గొర్రెలు అందించుటకు ప్రభుత్వం అలోచిస్తుంది. బీమా డబ్బులు వచ్చిన తర్వాత కొని ఇస్తాం.

– విజయ్‌భార్గవ్, పశువైద్యాధికారి,హుస్నాబాద్

ఆర్టీసీ కార్మికుల ధర్నా

జీతాలు పెంచాలని డిమాండ్

హుస్నాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ కార్మికుల జీతభత్యాలు పెంచాలని డిమాండ్ చేస్తు శుక్రవారం భోజన విరామ సమయంలో గెట్ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టీఎంయు డిపో కార్యదర్శి మ్యాకల రాములు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కార్మికుల డిమాండ్ మేరకు సీఎం కేసీఆర్ 44శాతం జీతాలు పెంచచారన్నారు. ఏప్రిల్ 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పెంచాల్సిన జీతభత్యాలను పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్యత్‌లో మరింత ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు జీఎస్ రావు, రాజు, జనార్ధన్, బీ. ప్రభాకర్, కేఆర్.చందర్, రాములు, సాయిలు, కనకరాజు, కేవీ. రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మి, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.



డిపో ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి...



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ నుంచి ధర్మారంకు మధ్యహ్నాం బస్సు సౌకర్యం కల్పించాలలి. మధ్యహ్నాం సమయంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో రైతులు వివిధ పనుల నిమిత్తం హుస్నాబాద్‌కు వచ్చి మధ్యాహ్నాం వరకు తిరిగి ఊరుకు రాలేక పోతున్నారు. సాయంత్రం వరకు వ్యవసాయ పనులు వదులు కోని హుస్నాబాద్‌లోనే ఉండాల్సి వస్తుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి.

–ర్యాగటోని సంపత్

12

మన హుస్నాబాద్
సాక్షి సిద్దిపేట
శనివారం | జనవరి | 6 | 2018

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
హలో!
(ముల్కనూర్)
అన్నపూర్ణ టాకీస్:
ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)



త్వరలో.. మినరల్ వాటర్..!

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని గాంధీనగర్‌లో ప్రజలకు శుద్ధినీరు అందించడం కోసం చేపట్టిన మినరల్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

సార్లు రాక..మరి ఆడుకోక..!



ఆడుకుంటున్న గౌరవల్లి పాఠశాల విద్యార్థులు



ఫోన్‌లో డీఈఓకు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్

అక్కన్నపేట(హుస్నాబాద్): సమయం శుక్రవారం ఉదయం 11 గంటలు..గౌరవల్లి ఉన్నత పాఠశాలకు 13 మంది ఉపాధ్యాయులకు గాను ఒక్కరు కూడా రాలేదు. దీంతో విద్యార్థులంతా ఆడుకుంటున్నారు. ఉపాధ్యాయులు రావకపోవడానికి కారణం ఏంటని స్థానికులు ఆరాతీస్తే టీచర్లందరూ పదో తరగతి విద్యార్థులతో కలిసి విహారయాత్రకు వెళ్లారని తెలిసింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ గంభీరపు వివేకనందా, స్కూల్ చైర్మన్ వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కర్ణకంటి నరేశ్ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై కలెక్టర్ స్పందించి టీచర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై డీఈఓకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.

ఉచిత వైద్య పరీక్షలు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని గౌరవెల్లిలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. దాదాపు 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు వివరించారు.

హుస్నాబాద్‌రూరల్: ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బంజేరుపల్లిలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 30 సంవత్సరాలపై బడిన 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను నమోదు చేసినట్లు ఇన్‌చార్జి వైద్యాధికారులు శ్రీనివాస్ వినిత్, వెంకటేశం తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కొమరయ్య, జెమున్నీస,రూతమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేట: వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

టీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోహెడ(హుస్నాబాద్): తెలంగాణ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రుపొందించిన 2018 సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు ఎండీ మహామూద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహామూద్ మాట్లాడుతూ..ఈ నెల 7న నిర్వహించనున్న అయుత ధర్మ దీక్షను విజయవంత చేయాలని కోరారు. సీపీఎస్ విధానం రద్దు కోసం టీటీఎఫ్ నిరంతర పోరాటం కొనసాగుతుందన్నారు. తమ సంఘం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫరీదుద్దిన్, బుడుగు రాజేందర్, తిరుపతి, సునిత, శోభరాణి, రమ, ముంజ సత్యనారాయణగౌడ్, రవిందర్, లక్ష్మారెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

వృద్ధుడికి బియ్యం అందజేత



బియ్యం అందిస్తున్న బీజేపీ నాయకులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని రాంచంద్రాపూర్‌కు చెందిన అనాధ వృద్ధుడు బాణాల వెంకటయ్యకు బీజేపీ మండలాధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం శుక్రవారం 40 కిలోల బియ్యం పంపిణీ చేశారు. వెంకటయ్యకు సాంకేతిక కారణంతో రేషన్ అందించక పోవడంతో తాము బియ్యం అందించినట్లు వెంకటేశం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ ఆర్టీఐ సెల్ మండలాధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, బోలుమల్ల ఆంజనేయులు, సతీశ్, నరాల శ్రీకాంత్, కరుణాకర్, బొబ్బల కనకరెడ్డి, దామోదర్, ఖమ్మం సతీశ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీల సమావేశం



రేబర్తిలో అభివృద్ధి కమిటీ సమావేశం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి, వల్లంపట్లలో సర్పంచ్‌లు అందే భూపతి, అనందం అధ్యక్షతన అభివృద్ధి కమిటీల సమావేశం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ రాగామణి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత కమిటీలదేనన్నారు. కార్యాక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలు

కోహెడరూరల్(హుస్నాబాద్): శనివారం సిద్దిపేటలో జరగనున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహసభల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మండలాధ్యక్షుడు కొంకటి పర్శరాములు కోరారు.ప్రభుత్వలు విద్యార్థుల సమస్యలు పాటించుకోవడం లేదని మండిపడ్డారు.

Zone Guide

ఈ నెల 8న అభినందన సమావేశం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం మడద పంచాయతీ కార్యదర్శి పింగిలి గోపాల్‌రెడ్డి పదవి వీరమణ పొందడంతో ఆయన సేవలను గుర్తించి ఈ నెల 8న మండల పరిషత్ కార్యాలయంలో అభినందన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హాజరవుతారని చెప్పారు.

నేటి నుంచి రేబర్తిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

మద్దూరు(హుస్నాబాద్): ఈ నెల 6 నుంచి 12 వరకు మండలలోని రేబర్తిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సాహితీ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ సమన్ శుక్రవారం తెలిపారు. శిబిరంలో తమ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 విద్యార్థులు పాల్గొంటారన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

హుస్నాబాద్‌రూరల్: పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ఆదివారం అపోలో ఫార్మాసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బాధ్యుడు ఎల్.రాజు శుక్రవారం తెలిపారు. శిబిరంలో బీపీ, షుగర్ తదితర ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నట్లు రాజు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంతో పాటు గండిపల్లి, గౌరవెల్లిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేస్తునట్లు ఏఈ ధరావత్ మోహన్‌నాయక్ శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇంటర్వ్యూ

మహేశ్
అంశం : విత్తనోత్పత్తి
ఏడీఏ, హుస్నాబాద్



హుస్నాబాద్‌రూరల్:

ప్రశ్న: ఎలాంటి విత్తనోత్పత్తి రకాలు సాగు చేస్తున్నారు..?
జవాబు: ప్రభుత్వం విత్తనోత్పత్తి కింద సోయాబీన్ , వరి ,వేరుశెనగ, శనగ పంటలను రైతుల ద్వారా సాగుచేయిస్తోంది.
ప్రశ్న: హుస్నాబాద్ ప్రాంతానికి ఏ విత్తం కేటాయించారు..?
జవాబు: రబీ సీజన్‌కు వరి సాగు కేటాయించాం
ప్రశ్న: ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు..?
జవాబు: గ్రామీణ విత్తనోత్పత్తి కింద మండలానికి రెండు యూనిట్లు చొప్పున 50 ఎకరాలలో విత్తనోత్పత్తి చేస్తున్నారు.
ప్రశ్న: ఎలాంటి రకాల విత్తనం ఇచ్చారు..?
జవాబు:ఒకటి బతుకమ్మ, 1010 రకాన్ని విత్తనోత్పత్తికి ప్రభుత్వం సబ్సిడీ పై సరఫరా చేసింది.
ప్రశ్న: ఎంత మంది రైతులకు విత్తనం ఇచ్చారు..?
జవాబు: మండలానికి 50 ఎకరాలు 50 మంది రైతులకు ,డివిజన్‌లో 10 యూనిట్లకు 250 మందికి విత్తనాలు అందించాం.
ప్రశ్న: పండించిన ధాన్యం ఎవరు కొనుగోలు చేస్తారు..?
జవాబు: విత్తనోత్పత్తి చేసిన రైతులకు విత్తనం విక్రయించుకోనే అధికారం ప్రభుత్వం కల్పిస్తుంది.
ప్రశ్న: విత్తనోత్పత్తి సాగుకు రైతులకు శిక్షణ ఇస్తున్నారా..?
జవాబు: సాగు చేసే రైతులకు మూడు దఫాలు శిక్షణ ఇచ్చి అవగహన కల్పిస్తున్నాం.
ప్రశ్న: ఎప్పుడెప్పుడు శిక్షణ ఇస్తున్నారు..?
జవాబు: విత్తంనం ఇచ్చే ముందు, పూత దశలో, కోత దశలో మూడు దఫాలు శిక్షణ ఇచ్చి రైతులను చైతన్యం చేస్తున్నాం.
ప్రశ్న: రైతులకు ఎక్కడ శిక్షణ ఇస్తున్నారు..?
జవాబు: శిక్షణ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని ఒకే గ్రామానికి 25 మందికి విత్తనోత్పత్తికి అవకాశం కల్పిస్తున్నాం. అదే గ్రామంలో పంటల క్షేత్రంలోనే అవగాహన కల్పిస్తున్నాం.